ISO 9001 COMPANY
Sterling
M :9100100959
:9573020870
SRI VENKATESHWARA PUMPS & MOTORS
Authorised Dealers for Sterling Addison
All Type Of Motors Repairing, Lifting & Fitting
SALES & SERVICES
Allwyn 'X' Road, Miyapur, Hyderabad - 500 049.

# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

సంపుటి: 3 సంచిక: 238, పేజీలు - 09
మంగళవారం, డిసెంబర్ 05, 2023 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

MAHESH KUMAR KOVURY
CELL:9885824338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MEN'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,
CHATRNAKA

# తీరుమారని 'హస్త' రాజకీయం

## అట్లుంటది కాంగ్రెస్ తోని



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో 10 ఏళ్లపాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ (టీఆర్ఎస్) ఇంటికి వెళ్లిపోయింది. ఇటీవల తెలంగాణలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆరు ఉచిత హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ బీఆర్ఎస్ ను ఓడించి అధికారంలోకి వచ్చింది. చింత చచ్చినా పులుపుచావలేదు అనే సామత లాగా కాంగ్రెస్ అధిష్టానం మాత్రం పాతపాటే పాడుతోంది. సీఎం ఎవరు ? అనే విషయంలో అందరిని కాంగ్రెస్ హైకమాండ్ టెన్షన్ పెడుతోంది. కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ ఎప్పుడు ఇలాగే చేస్తోంది అని మరోసారి వెలుగు చూసింది. తెలంగాణలో అధికారంలోకి వస్తామని ముందుగానే ఊహించిన ఆపార్టీ పెద్దలు ఇంతకాలం చర్చలు జరపకుండానే ఉంటారా ? అని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రశ్నిస్తున్నారు. తెలంగాణ పూర్తి మెజారిటీ వచ్చినా సీఎం పేరు ప్రకటించకుండా ఆలస్యం చెయ్యడంతో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మండిపడుతున్నారు.ప్రజలు మద్దతు ఇవ్వకుండా, ఎమ్మెల్యేలను గెలిపించకుండా ఉంటే మమ్మల్ని ఆదరించండి అని తిరిగే కాంగ్రెస్ పార్టీ తరువాత మెజారిటీ వచ్చిన తరువాత ఇలాంటి పనులు చేస్తోందని కాంగ్రెస్ ఆరోపిస్తోంది. కర్ణాటకలో 135 మంది ఎమ్మెల్యేలు గెలిపిచినా కొన్ని రోజుల పాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు బీపీ. షుగర్ లెవల్స్ పెరిగిపోయేలా టెన్షన్ పెట్టిన కాంగ్రెస్ పార్టీ తరువాత సిద్దరామయ్యను సీఎంగా, డీసీఎంగా డీకే శివకుమార్ ను నియమించిన విషయం తెలిసిందే. కర్ణాటకలో అంటే కొన్ని నెలల నుంచి సీఎం రేసులో సిద్దరామయ్య, డీకే శివకుమార్ ఉన్నారు కాబట్టి ఆరోజు అలా హైకమాండ్ ఆలస్యం చేసినా అర్థం ఉందని, అయితే తెలంగాణలో పరిస్థితి అలా లేదని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఉంటున్నారు. కర్ణాటక ఫార్ములా తెలంగాణలో కూడా అమలు చేసే అవకాశం ఉందని తెలిసింది. లోకల్, నాన్ లోకల్ నినాదాన్ని కొందరు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తెర మీదకు తెచ్చారని, టీడీపీ నుంచి వలస వచ్చిన రేవంత్ రెడ్డికి అప్పుడు సీఎం పదవి ఇవ్వకూడదని అడ్డుపడుతున్నారని తెలిసింది.కేపీసీసీ అధ్యక్షుడు డీకే శివకుమార్ ను అదే పదవిలో కొనసాగించి డీసీఎం పదవి ఇచ్చినట్లు రేవంత్ రెడ్డిని టీపీసీ అధ్యకుడిగా కొనసాగించి

6లో ▶

# మళ్లీ మొదటికొచ్చిన ముచ్చట

## - బీఆర్ఎస్ చెప్పింది నిజమేనా.?

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ కాంగ్రెస్ అంటేనే అంతర్గత విభేదాలు పదవుల కోసం పంచాయితీలు సీనియర్లు, జూనియర్ల మధ్య అభిప్రాయ భేదాలు అంటూ రకరకాల కుమ్ములాటలుంటాయని ప్రత్యర్థి పార్టీలు ఎద్దేవా చేస్తుంటాయి. ఇక ఎన్నికల సమయంలోనైతే కాంగ్రెస్ పార్టీ సీఎం అభ్యర్థి ఎవరో చెప్పాలని ఆ పార్టీ గెలిస్తే ఆరు నెలలకో సీఎం మారుతాడంటూ సెటైర్లు విసిరాయి. అయితే అంతకుముందు ఎలా ఉన్నా ఎన్నికల సమయం వచ్చేసరికి బీఆర్ఎస్‌ను గద్దె దించి, కాంగ్రెస్‌ను గెలిపించటమే లక్ష్యంగా హస్తం పార్టీ నేతలంతా ఒకేతాటి మీదికొచ్చి పోరాడారు. ఫలితంగా విజయదుందుబీ మోగించారు. ఓటర్లు కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు కావాల్సిన మ్యాజిక్ ఫిగర్ కంటే ఓ ఐదు సీట్లు ఎక్కువే కట్టబెట్టారు. అయితే ప్రభుత్వం ఏర్పాటు చేసే సమయం వచ్చేసరికి మళ్లీ ముచ్చట మొదటికొచ్చింది. సీఎం అభ్యర్థి ఎంపికపై తుది నిర్ణయం అధిష్ఠానికే అప్పగిస్తూ ఏకవాక్య తీర్మానం చేసి ఢిల్లీకి పంపించగా ఎమ్మెల్యేల అభిప్రాయాలను ఏఐసీసీ నియమించిన పరిశీలకుడు డీకే శివకుమార్ సేకరించారు.

6లో ▶




# ఓటమి నుంచి పాఠాలు నేర్చుకోండి, మీ ఆక్రోశాన్ని చూపించకండి

## - ప్రతిపక్షాలకు ప్రధాని ఉపదేశం



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** శీతాకాల సమావేశాలు ప్రారంభమయ్యే ముందు ప్రధాని నరేంద్ర మోదీ మీడియాతో మాట్లాడారు. నాలుగు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలను ప్రస్తావించారు. ప్రతిపక్ష పార్టీలు ఓటమిని పక్కన పెట్టి చర్చలకు సహకరించాలని కోరారు. ఓడిపోయామన్న ఫ్రస్ట్రేషన్‌ని పార్లమెంట్ సమావేశాల్లో చూపించొద్దని సూచించారు. డిసెంబర్ 3న విడుదలైన ఎన్నికల ఫలితాల్లో ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లో బీజేపీ ఘన విజయం సాధించింది. కాంగ్రెస్ చేతిలో ఉన్న ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్ కూడా కమల దళం వశమయ్యాయి. తెలంగాణలో మాత్రం కాంగ్రెస్ మెజార్టీ సాధించింది. ఈ క్రమంలోనే ప్రధాని మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు.

6లో ▶




## ముగిసిన ఎన్నికలు

### - కోడ్ ఎత్తేసిన కేంద్ర ఎన్నికల సంఘం

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) తెలంగాణతో సహా మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్ గఢ్ లో ఎన్నికల ప్రక్రియ ముగిసింది. ఈ నెల 3న ఈ 4 రాష్ట్రాల ఫలితాలు వెలువడి కొత్త ప్రభుత్వాలు ఏర్పాటుకు సిద్ధమవుతున్నాయి.

6లో ▶

# తుఫాన్ ప్రభావంపై కలెక్టర్లతో సీఎం జగన్ సమీక్ష

## - అలాంటి వారికి రూ.10 వేల ఆర్థిక సాయం

- ఆంధ్రప్రదేశ్‌ను వణికిసోన్న మిచౌంగ్ తుఫాను
- ప్రాణనష్టం జరగకుండా చూడాలని సీఎం ఆదేశం
- ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని సూచన





**అమరావతి (ప్రశ్న న్యూస్)** బంగాళాఖాతంలో ఏర్పడిన మిచౌంగ్ తీవ్ర తుఫానుగా బలపడి కోస్తాంధ్ర తీరంవైపు దూసుకొస్తోంది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తుఫాను ప్రభావిత ప్రాంతాల కలెక్టర్లతో సోమవారం మధ్యాహ్నం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సహాయక చర్యలపై కలెక్టర్లకు ఆయన దిశా నిర్దేశం చేశారు. ఎస్పీలు, కలెక్టర్లకు ఇది ఒక సవాలు లాంటిందని, ఎక్కడా ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టాలని జగన్ ఆదేశించారు. అత్యవసర పనుల కోసం జిల్లాకు రూ.2 కోట్ల చొప్పున విడుదల చేయాలని కలెక్టర్లకు

6లో ▶

# ప్రతిపక్ష నేత ఎవరు.?

## - ముగ్గురిలో ఒక్కరా.? లేక ఇంకెవ్వరు.?



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ ఎన్నికలు ముగిశాయి. పదేళ్ల తర్వాత కారు జోరుకు తెలంగాణ ప్రజలు బ్రేకు వేశారు. తెలంగాణ తెచ్చిన పార్టీగా బీఆర్ఎస్ పదేళ్లపాటు హవా చూపించగా ఈ ఎన్నికల్లో తెలంగాణ ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్ ను గుర్తించి ప్రజలు పట్టం కట్టారు. ఇక తెలంగాణ సీఎంగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయడం ఖాయమని తెలుస్తోంది. తెలంగాణ కాంగ్రెస్ శాసనసభా పక్ష నేతగా రేవంత్ రెడ్డి ఉండగా, అసెంబ్లీలో ప్రతిపక్ష నేత ఎవరన్నది ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ 64 సీట్లతో

6లో ▶

# సైక్లోన్ మిచౌంగ్ విధ్వంసం

## - తమిళనాడుని ముంచెత్తుతున్న వర్షాలు, ఐదుగురి మృతి



**చెన్నై (ప్రశ్న న్యూస్)** మిచౌంగ్ తుఫాన్ బీభత్సం చేస్తోంది. కుండపోత వర్షాలతో తమిళనాడు అతలాకుతలమైంది. చెన్నై నగరం చిగురుటాకులా వణుకుతోంది. వరదల్లో కార్లు, బైకులు, ఆటోలు కొట్టుకుపోతున్నాయి. జనజీవనం అస్తవ్యస్తమైంది. భారీ వర్షాల కారణంగా చోటుచేసుకున్న దుర్ఘటనల్లో ఇప్పటివరకూ ఐదుగురు దుర్మరణం పాలయ్యారు. గత 80 ఏళ్లలో అతిపెద్ద తుఫాన్ అని అధికారులు తెలిపారు. బంగాళాఖాతంలో కొనసాగుతున్న తుఫాన్

6లో ▶

# హుందాగా తప్పుకున్నాం

## - ఓటమి తరువాత కేసీఆర్ తొలి భేటీ



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) :** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమి తర్వాత బీఆర్ఎస్ అధినేత, అపద్ధర్మ ముఖ్యమంత్రి కేసీఆర్ తొలిసారి స్పందించారు. సోమవారం రోజున బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో తెలంగాణ భవన్‌లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ భేటీ తర్వాత ఎమ్మెల్యేలంతా సాయంత్రం సమయంలో ఎర్రవల్లిలోని కేసీఆర్ ఫామ్‌హౌజ్‌కు చేరుకున్నారు. ఎమ్మెల్యేలతో కేసీఆర్ సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఎన్నికల ఫలితాలపై కేసీఆర్ ఇంట్రెస్టింగ్ కామెంట్లు చేశారు.ముందుగా గెలిచిన ఎమ్మెల్యేలందరికీ కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. వచ్చే నెల 16వ తేదీ వరకు బీఆర్ఎస్ ప్రభుత్వమే కొనసాగేందుకు అవకాశం ఉందని తెలిపారు. అయితే ప్రజలు ఇచ్చిన తీర్పుతో హుందాగా పక్కకు తప్పుకున్నామని పేర్కొన్నారు. ప్రస్తుతం ఏర్పడనున్న కొత్త ప్రభుత్వానికి సహకరిద్దామని కాంగ్రెస్ సర్కారులో ఏం జరుగుతుందో చూద్దామని ఎమ్మెల్యేలకు గులాబీ బాస్ సూచించారు. అంతేకాకుండా త్వరలోనే తెలంగాణ భవన్‌లో పార్టీ సమావేశం నిర్వహించుకుందామని కేసీఆర్ తెలిపినట్లు సమాచారం. ఈ సమావేశంలో ఎన్నికల ఫలితాలపై సమీక్ష

6లో ▶

# ఏపీ రాజధానిపై క్లారిటీ

## - పార్లమెంట్‌లో కేంద్రం సంచలన ప్రకటన

- ఏపీ రాజధాని అంశంపై పార్లమెంట్‌లో ప్రశ్నించిన ఎంపీ
- అమరావతి మాస్టర్ ప్లాన్‌ను ఆమోదించినట్లు తెలిపిన కేంద్రం
- 28 రాష్ట్రాల రాజధానుల జాబితా విడుదల చేసిన కేంద్ర మంత్రి



**న్యూఢిల్లీ / అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ రాజధానిపై కేంద్ర ప్రభుత్వం సోమవారం పార్లమెంట్ వేదికగా కీలక ప్రకటన చేసింది. అమరావతే ఏపీ రాజధాని అని స్పష్టం చేసింది. అమరావతి మాస్టర్ ప్లాన్ ఆమోదించినట్లు వెల్లడించిన కేంద్ర సర్కారు దేశంలోని 28 రాష్ట్రాల రాజధానుల జాబితాను విడుదల చేసింది. అందులో

6లో ▶

# తెలంగాణ అసెంబ్లీ రద్దు చేసిన గవర్నర్

## - ఉత్తర్వులు జారీ, కొత్త అసెంబ్లీకి గెజిట్ నోటిఫికేషన్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ అసెంబ్లీ రద్దు అయింది. మంత్రివర్గ సిఫార్సు మేరకు ప్రస్తుత అసెంబ్లీని గవర్నర్ తమిళిసై రద్దు చేశారు. ఈ మేరకు సోమవారం సాయంత్రం సర్క్యూలర్ జారీ చేశారు. కొత్త అసెంబ్లీ (తెలంగాణలో మూడో శాసనసభ) ఏర్పాటుకు ఎలక్షన్ కమిషన్ గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఇదివరకే కేసీఆర్ సీఎం పదవికి రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను గవర్నర్ కు పంపించగా, తమిళిసై ఆమోదించారు.

6లో ▶

# పొంగులేటిపై దుష్ప్రచారం చేస్తే ఊరుకునేది లేదన్న యూత్ కాంగ్రెస్

## ఊకంటి గోపాల్ రావుపై పూనెం శ్రీను ఆగ్రహం





కొత్తగూడెం (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రచార కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస్ పేరు చె డ్ గొ ట్టే లా వ్యవహరిస్తున్న ఊకంటి గోపాల్ రావు ఆయన అనుచరులపై కాంగ్రెస్ యూత్ లీడర్ పూనెం శ్రీను ఆగ్రహం వ్యక్తం చేశారు. పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిపిఐతో పొత్తులో భాగంగా బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వాన్ని కూల్చి తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు కోసం పొంగులేటి ఇచ్చిన పిలుపు మేరకు కొత్తగూడెం నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తలంతా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను ఏ ఒక్కరిని అసెంబ్లీ గేటు తాకనివ్వమని అన్న పొంగులేటి శ్రీనన్న మాట కోసం కట్టుబడి సిపిఐ అభ్యర్థి గెలుపు కోసం నిద్రాహారాలు మాని ఇంటింటి ప్రచారం చేశామన్నారు. కానీ కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలో కొందరు దొంగ చాటుగా వెన్నుపోటు చర్యలకు పాల్పడి శీనన్న పేరు చెప్పుకుంటూ దుష్ప్రచారం చేస్తున్న పొంగులేటి శీనన్న పరువు మర్యాదలకు భంగం కలిగించే విధంగా ఆయన స్థాయి తగ్గించేలా చర్యలకు పాల్పడుతున్నారన్నారు. ఇప్పటికే ఊకంటి గోపాలరావుని పార్టీ నుంచి సస్పెండ్ చేశామని పార్టీ పెద్దలు చెప్పారని ఇకనైనా బుద్ధి తెచ్చుకొని ఊకంటి గోపాల్ రావు ఆయన అనుచరులు ఇలాంటి దుష్ప్రచారాలకు దూరంగా ఉండాలని లేదంటే తగిన మూల్యం చెల్లించుకోవాలని కాంగ్రెస్ పార్టీ తరపున హెచ్చరిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో వజ్జా చందర్ కనకరాజు, సర్పంచ్ బండ వెంకటేశ్వర్లు, ఆవుల మధు, మైనారిటీ జిల్లా నాయకులు ఎండి గౌస్, అయూబ్, ఆదిల్, పాల్వంచ ఉపేందర్, పాబోలు నాగేశ్వరావు శ్వేతా రెడ్డి, సత్య నారాయణరెడ్డి, వెంకటరెడ్డి, స్వాతి రెడ్డి, సంపత్, పృధ్వి ,రాము, జీడి మహేష్, ఆవుల మధు, యాసారపు నరసింహారావు, అరుణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాజిరెడ్డి కోసం నిరంతరం సైనికుల పనిచేసిన కార్యకర్తలకు కృతజ్ఞతలు..!!

## డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్..!! కొల్చారం మండలం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్లేశం గౌడ్





మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) నర్సాపూర్ నియోజకవర్గంలో మీడియా సమావేశం ఏర్పాటు చెసినా మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంజనేయులు గౌడ్ మరియు కొల్చారం మండలం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగలగారి మల్లేశం గౌడ్ నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఆవుల రాజి రెడ్డి టీపిసిసి రాష్ట్ర నాయకులు రవీందర్ రెడ్డి. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి ని గెలిపించడానికి నిరంతరం పోరాడి, కాంగ్రెస్ పార్టీకి వెన్నుదండగా నిలిచిన కాంగ్రెస్ కార్యకర్తలకు నాయకులకు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ఓట్లు వేసిన ప్రజలకు మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా కృతజ్ఞతలు తెల్పినారు. నర్సాపూర్ నియోజకవర్గం హైదరాబాద్ కు కూతవీడు దూరంలో ఉన్న అభివృద్ధికి నోచుకోలేదని అనేక కార్యక్రమాలు ప్రజా తరుపున పోరాటం చేసాము. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యేగా గెలిస్తే ఈ ప్రాంతాన్ని ఈ ప్రాంత ప్రజలను అభివృద్ధి చేద్దాం అనుకున్నానే తప్ప మాకు ఇలాంటి పదవుల మీద ఆశ లేదు. నర్సాపూర్ వెనుకబడడానికి కారణం బిఆర్ఎస్ ప్రభుత్వం మాత్రమే. కెసిఆర్ నర్సాపూర్ ప్రాంతానికి వందల కోట్ల హామీ ఇచ్చారు గాని ఎ యొక్క హామీ కుడా నెరవేర్చులేరు. అధికారంలో ఉన్న నర్సాపూర్ అభివృద్ధి చేయడానికి ముఖ్యమంత్రి తో ప్రత్యేక నిధులతో నర్సాపూర్ అభివృద్ధి చేస్తాము అన్నారు. నర్సాపూర్ అభివృద్ధి కోసం ప్రజల కోసం నిరంతరం పోరాటం చేస్తానన్నారు. నర్సాపూర్ ప్రభుత్వ హాస్పటల్ త్వరలో 100 పడకల ఆసుపత్రి చేస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో చిలుముల సుహాసిని రెడ్డి, కర్ణకార్ రెడ్డి,నవీన్ గుప్తా, ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్ మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్ గుప్తా నర్సాపూర్ నియోజకవర్గం మహిళ అధ్యక్షులు సుజాత నర్సాపూర్ బ్లాక్ అధ్యక్షులు రిజ్వన్ నర్సాపూర్ పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, కొల్చారం మండలం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగలగారి మల్లేశం గౌడ్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేవన్న గారి శేఖర్, నర్సాపూర్ మండలం అధ్యక్షులు మల్లేష్ శివంపేట్ మండల అధ్యక్షులు సుదర్శన్ గౌడ్ వెల్దుర్తి మండలం అధ్యక్షులు మహెశ్వర్ రెడ్డి హత్నూర మండలం అధ్యక్షులు క్రిష్ణ ముదిరాజ్ నర్సాపూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఉదయ్ కుమార్ రాధక్రిష్ణ గౌడ్ హత్నూర మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ సత్యం నర్సాపూర్ మండలం ఉపాధ్యక్షులు నర్సింలు యుత్ కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు సందీప్ శివంపేట్ మండలం యుత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నర్సింహ చారి ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు ప్రశాంత్ కంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థ అధ్యక్షులు,నాయకులు కార్యకర్తలు తదితరలు కొల్చారం మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన బీసీ సంఘం అధ్యక్షుడు టి ఆర్ చందర్



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ శూన్యంలో ఉన్నప్పుడు దానికి జీవం పోసి ఈరోజు అధికారంలోకి తీసుకువచ్చిన టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి తెలంగాణ ముఖ్యమంత్రి కావడం చాలా సంతోషంగా ఉందని ఆయనకు బీసీ సంఘం అధ్యక్షుడు టి ఆర్ చందర్ శుభాకాంక్షలు తెలిపారు. బీసీల పట్ల ఏర్పడబోయే రేవంత్ ప్రభుత్వం సముచిత స్థానం కల్పిస్తే 20 సంవత్సరాల వరకు అధికారం ఇవ్వడానికి బీసీలు సిద్ధంగా ఉన్నారని బీసీల అణచివేతను చేసిన కేసీఆర్ ప్రభుత్వాన్ని సైతం సాగనంపిన ఘనత బీసీలదే అన్నారు.

# నియోజకవర్గ ప్రజలందరికీ అందుబాటులో ఉంటా

## : డీసీఎంస్ వైస్ చైర్మన్ కొత్వాల



పాల్వంచ (ప్రశ్న న్యూస్) కొత్తగూడెం నియోజకవర్గం ప్రజలందరికీ 24 గంటలూ అందుబాటులో వుంటూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానని డీసీఎంస్ వైస్ చైర్మన్ కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ మండలం పరిధిలోని జగన్నాధపురం గ్రామంలో ప్రజలను, కాంగ్రెస్ కార్యకర్తలను కొత్వాల కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందనీ, అభివృద్ధి కాంగ్రెస్ కే సాధ్యం అన్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలోని 6 గ్యారంటీలతో రాష్ట్రం అన్నీ రంగాల్లో అభివృద్ధి చెందుతుందని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎర్రంశెట్టి ముత్తయ్య, జగన్నాధపురం సర్పంచ్ బానోత్ అనిత, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, మాజీ జడ్పీటీసీ నందా నాయక్, కాంగ్రెస్ నాయకులు బాలినేని నాగేశ్వరరావు, బాదార్ల జోషి, వీసంశెట్టి శ్రీనివాసరావు, గంధం నర్సింహారావు, కందుకూరి రాము, పులి సత్యనారాయణ, అజ్మీరా రమేష్, మంగయ్య, బానోత్ బాలాజీ, దారా చిరంజీవి, అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.

# బోయిన్ పల్లిలో మద్యం సేవిస్తూ వృద్ధుడు మరణం



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న బోయిన్ పల్లి హస్మత్ పేట చౌరస్తాలో ఉన్న ఓ మద్యం షాపులో మద్యం సేవిస్తూ ఓ వృద్ధుడు అనుమానస్పదంగా మృత్యువాత పడిన సంఘటన బోయిన్ పల్లి హస్మాత్ పేట్ లో చోటుచేసుకుంది. మద్యం సేవించేందుకు స్థానిక వైన్ షాప్ కు వచ్చిన సురేష్ (61) వయస్సు మద్యం సేవిస్తూ గుండె పోటుతో మరణించడని మద్యం షాప్ నిర్వాహకులు తెలిపారు. ఆపస్మారక స్థితిలో పడిఉన్న ఆ వృద్ధున్ని వైద్యం కోసం 108 అంబులెన్స్ లో ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించేందుకు ప్రయత్నం చేయగా,వృద్ధున్ని పరీక్షలు చేసిన అంబులెన్స్ సిబ్బంది, అప్పటికే మృతి చెందడని తేల్చి చెప్పడంతో,విషాద చాయలుఅలుముకున్నాయి. మరో వైపు ఇదే సమాచారాన్ని ఆల్వాల్ పోలీసులకు సమాచారం చేరావేయగా సంఘటన స్థలంకు చేరుకున్న పోలీసులు వివరాలు సేకరించి మృత దేహంను శవ పంచనామా కోసం గాంధీ హాస్పిటల్ కుతరలించారు. కేసు నమోదు చేసిన పోలీసులు అసలు నిజాలు కోసం దర్యాప్తు చేపట్టారు.

# దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన

## చందాయిపేట గ్రామ సర్పంచ్ స్వర్ణలత భాగ్యరాజ్..!!



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్) దుబ్బాక ఎమ్మెల్యే శ్రీ కొత్త ప్రభాకర్ రెడ్డి ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన చందాయి పేట గ్రామ బిఆర్ఎస్ కార్యకర్తలు. మా దుబ్బాక ఆపద్బాంధవుడు ప్రభాకరన్న మంచితనం ఎప్పటికైనా ఉపయోగపడుతుంది. మంచి చెడులకు, ఆపద, సంపదల కు, గుడికి, బడికి సహకారాన్ని అందించారు. అమంచితనమే దుబ్బాకలో ప్రభాకరన్న ఘన విజయంకు నాంది పలికింది. మెదక్ ఎంపీ గా రెండు మార్లు ఘన విజయం సాధించిన ప్రభాకరన్న దుబ్బాక అభివృద్ధి లో కీలకపాత్ర పోషించారురాష్ట్రం అంతటా కాంగ్రెస్ గాలి వీచినా దుబ్బాకలో మాత్రం బీఆర్ఎస్ హవా కొనసాగింది. కార్యకర్తల కష్ట సుఖాల్లో నేనున్నా అని భరోసా ఇచ్చారు. కత్తి గాటుకు గురైనా..మనోధైర్యం కోల్పోలేదు. కార్యకర్తలు కష్ట కాలంలో అండగా నిలిచారుప్రజల ఆశీర్వాదంతో దుబ్బాక ఎమ్మెల్యే గా గెలిచి నిలిచాడుస్థానిక సర్పంచ్ బుడ్డస్వర్ణలతభాగ్యరాజ్,ఉపసర్పంచ్ సంతోష్ కుమార్,వార్డ్ మెంబర్ రమ్య,రైతుబంధు అధ్యక్షుడు ఆంజనేయులు,గ్రామమహిళలు బుడ్డ సంతోష,గొంది నాగలక్ష్మి,రాణి, శ్రీలత,భాగ్యమ్మ,నీరుడిరమ్య, బీట్లమహేష్ బుడ్డరాజు,బొంది స్వామి,జింక స్వామి, వంజరిమహేష్ స్వామి,ఎల్లం, బాల్ నర్స్ బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు

# గెలిచిన అభ్యర్థులతో మంతనాలు మాజీ సిఎం కేసిఆర్



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గ నుంచి పోటీచేసి ఎమ్మెల్యేగా విజయం సాధించిన లాస్యనందిత బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. తెలంగాణ భవన్ లో కేటీఆర్ ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న పార్టీ నాయకులకు కేటిఆర్ దిశానిర్దేశం చేశారు. అలాగే తొలి సారి ఎమ్మెల్యేగా గెలిచిన లాస్య నందితకు కేటీఆర్, ఎమ్మెల్సీ కవిత శుభాకాంక్షలు తెలిపారు. దివంగత నేత సాయన్న ఆశయాలను నెరవేర్చి వారసత్వ రాజకీయాలకు తెరలేపారని కొనియాడారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చాలతో లాస్య కుటుంబానికి కేటీఆర్ శుభాకాంక్షలు తెలుపుతూ రాజకీయల్లో ఉన్నత స్థాయికి ఎదిగాలని దీవించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కవిత, బీఆర్ఎస్ మహిళా నాయకురాలు నివేదిత పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం సంతోషం

## : ఏఐటియుసి రాష్ట్ర కమిటీ సభ్యుడు బెజ్జాల కృష్ణమూర్తి

తార్నాక (ప్రశ్న న్యూస్) కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓట్లు వేసే విషయంలో రవాణా శాఖ కార్మికులందరూ ఆటో డ్రైవర్లందరూ ఆటో డ్రైవర్లకు ఇస్తానన్న పథకాలను ఆటో డ్రైవర్ల దగ్గరికి వెళ్లి రవాణా శాఖలో పనిచేసే ప్రతి కార్మికుల దగ్గరికి తీసుకుపోవడం జరిగింది ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టి ప్రభుత్వం గెలుపు కోసం కృషి చేయడం జరిగినదని బెజ్జాల కృష్ణమూర్తి ఏఐటియుసి రాష్ట్ర కమిటీ సభ్యుడు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం సంతోషంగా ఉందన్నారు.

# ప్రజా తీర్పును శిరసావహిస్తాం

- అధైర్య పడొద్దు. ప్రజల కు అండగా నిలుద్దాం
- శ్రమించిన బిఆర్ ఎస్ శ్రేణులకు కృతజ్ఞతలు
- బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి




మెదక్ ప్రతినిధి (ప్రశ్న ప్రశ్న )ఎన్నికల్లో గెలుపు ఓటమిలు సహజమని , ప్రజా తీర్పును శిరసా వహిస్తామని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కార్యకర్తలు నాయకులతో మాట్లాడారు. 25 ఏళ్లుగా ఉద్యమంలో రాజకీయంగా ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్నామని, అధైర్య పడకుండా ముందుకు సాగినట్లు చెప్పారు. నియోజకవర్గ ప్రజలు ఆడబిడ్డగా ఆదరించి సహకరించారని అన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ చేదోడు వాదోడుగా నిలుస్తూ కష్టసుఖాల్లో పాల్పంచుకుంటానన్నారు. ఓటమిని గెలుపుగా భావిస్తూ ముందుకు వెలుదామనీ కార్యకర్తలు, నాయకులు సూచించారు. బిఆర్ ఎస్ శ్రేణులు అధైర్య పడకుండా ప్రజలకు అండగా నిలవాలి అన్నారు. ఎన్నికల్లో శ్రమించిన కార్యకర్తలు, నాయకులకు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్ పర్సన్ లావణ్య రెడ్డి, మెదక్ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు గంగాధర్, మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి, కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సేవ చేస్తా,మాట నిలబెట్టుకుంటా

## : వెన్నెల గద్దర్



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) సార్వత్రిక ఎన్నికల్లో ఘన విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ. రాష్ట్రంలో అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలువడం ఆ విజయం కోసం అహర్నిశలు శ్రమించి తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి తీసుకువచ్చిన టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డిని మార్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపిన వెన్నెల. సికింద్రాబాద్ కంటోన్మెంట్ ప్రజానికం నావెంటే నిలిచారు .నన్ను ప్రోత్సహించిన కాంగ్రెస్ పార్టీనాయకులకు,కార్యకర్తలకు నాకు ఓటు వేసిన ప్రతిఒక్కరికి గద్దర్ పేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజా యుద్ధ నౌక గద్దర్ మొదలు పెట్టిన ఈ యుద్ధం ఎక్కడ ఆగదని,నాన్న స్వప్నం సాకారం చేసిన రేవంతన్నకు,భట్టి విక్రమార్కన్నకు ధన్యవాదాలు తెలిపారు. కంటోన్మెంట్ ప్రజల పక్షాన ప్రతి క్షణం పని చేయడానికి తాను సిద్ధంగా ఉంటానని హామీ ఇచ్చారు. గెలుపు ఓటములకు అతీతంగా పనిచేస్తానని ప్రమాణం చేశారు..కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం,ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. కంటోన్మెంట్ లో ఏ సమస్య అయినా పార్టీలకు అతీతంగా పరిష్కరిస్తానని వితల గుమ్మడి వెన్నెల తెలియజేశారు.

## కాళికామాత ఆలయంలో సోమవారం కార్తీక మాసం సందర్భంగా సామూహిక కేదారేశ్వర వ్రతం



**ఆళ్లగడ్డ** ఆళ్లగడ్డ స్థానిక విశ్వరూప పారిశ్రామిక నగర్ లో వెలసిన శ్రీ శ్రీ శ్రీ కాళికామాత ఆలయం లో సోమవారం కార్తీక మాసం సందర్భంగా సామూహిక కేదారేశ్వర వ్రతం, నోములు బ్రహ్మంగారిమఠం ఆస్థాన సిద్ధాంతి పోలేపల్లి రామబ్రహ్మం సిద్ధాంతి, ఆలయ ప్రధాన అర్చకులు విల్లనూరు చంద్రశేఖర ఆచారి చేత శాస్త్రో క్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్తీక వన సమారాధన ఆలయ కమిటీ వారు పెద్ద ఎత్తున నిర్వహించారు. అనంతరం ఆలయ నూతన మహిళా కమిటీ ప్రమాణ స్వీకారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు శిల్పి దురుగడ్డ రవీంద్రాచారి ఆధ్వర్యంలో మొత్తం 20 మంది మహిళా సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. నూతన అధ్యక్షురాలుగా దురుగడ్డ అనురాధ, ఉపాధ్యక్షురాలుగా దురగడ్డ సావిత్రమ్మ, బాణాల గోవిందమ్మ. ప్రధాన కార్యదర్శిగా విశాలాక్షి,మరియు కార్యదర్శులుగా పద్మావతి, జ్యోతి, వీరభద్రమ్మ, వెన్నెలశ్రీ కమిటీ సభ్యులుగా ఉమాదేవి. విజయ. జ్యోతి. గాయత్రి తదితరులు ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షుడు రవీంద్రాచారి, ఉపాధ్యక్షుడు విజయ్ కుమార్ ఆచారి రామాచారి నూతన సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన అధ్యక్షురాలుగా ఎంపికైన దురుగడ్డ అనురాధ మాట్లాడుతూ విశ్వరూప నగర్ లో వెలసిన శ్రీ కాళికామాత ఆలయం దినదిన అభివృద్ధి చెందుతున్నదని ఈ ఆలయ అభివృద్ధికి తమ శాయశక్తుల కృషి చేస్తామని అన్నారు. తమపై నమ్మకంతో అమ్మవారికి సేవ చేసే భాగ్యాన్ని కల్పించిన ఆలయ కమిటీ అధ్యక్షుడు శిల్పి రవీంద్ర చారి కి, కమిటీ సభ్యులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి అభివృద్ధి అధికారి ఐఖీఓ మల్లిక్, ఆళ్లగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ గంగన్న , విశ్వబ్రాహ్మణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పోలీసులసహాయ చర్యలు



**తిరుపతి** తుఫాన్ కారణంగా జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పోలీసులు ముమ్మరంగా సహాయ కార్యక్రమాలు చేపట్టారు. లోతట్టు ప్రాంతాలను గుర్తించి అక్కడి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి ఆహార పానీయాలు అందిస్తున్నారు.తుఫాను ప్రభావంతో సూళ్లూరుపేట మండలంలోని లోతట్టు ప్రాంతమైన వట్రపాలెం గ్రామం నీట మునిగింది. ఆ గ్రామంలోని ప్రజలను నిన్నటి నుండి ఇప్పటివరకు సుమారు 500 మందికి పైగా సురక్షితంగా పునరావాస కేంద్రాలకు తరలించారు. క్రమంగా నీటిమట్టం 5 అడుగుల ఎత్తు వరకు పెరిగింది. అయినా కూడా సూళ్లూరుపేట పోలీసులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా వృద్ధులను, పిల్లలను తమ భుజస్కందాలపై మోస్తూ సురక్షితంగా జలదిగ్బంధం నుంచి పునరావాస కేంద్రాలకు తరలించారు. సమయం ఏదైనా పరిస్థితులు వేరైనా పోలీసు వారు నిత్యం ప్రజాసేవే పరమావధిగా భావించి విస్తృతంగా యుద్ధప్రాతిపదికన ప్రజలకు ఉత్తమమైన సేవలను అందిస్తున్నారు. వంకలు, వాగులు, నదులు పొంగి పొర్లుతున్నందున ఎలాంటి ప్రమాదం జరగకుండా ఎప్పటికప్పుడు పరిస్థితిని అంచనా వేస్తూ భద్రతను కట్టు దిట్టం చేస్తున్నారు. అలాగే చిన్న ప్రాణ హాని జరగకుండా చర్యలు చేపడుతున్నారు. తుఫాను మొదలైన నిన్నటి నుండి 24/7 పోలీసులు ప్రజాక్షేత్రంలో ఉండి సహాయక చర్యలను చేపడుతున్నారు.

## తుపాను ప్రభావంతో రానున్న 3రోజుల్లో తెలంగాణలో వర్షాలు

**హైదరాబాద్** నైరుతి బంగాళాఖాతం వద్ద కేంద్రీకృతమై ఉన్న మిగ్జాం తుపాను వాయువ్య దిశగా కదిలి క్రమంగా బలపడి తీవ్ర తుపానుగా మారింది.

తుపాను డిసెంబర్ 5వ తేదీన ఉదయం నెల్లూరు, మచిలీపట్నం మధ్య తీరాన్ని దాటే అవకాశం. తుపాను ప్రభావంతో రానున్న మూడు రోజులపాటు తెలంగాణ రాష్ట్రంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం వుంది. మంగళవారం తెలంగాణలో చాలా చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం వుంది.

## వైకాపా హయంలో ఆర్యవైశ్యులపై పెరిగిన దాడులు

**అనంతపురం** వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఆర్యవైశ్యులపై దాడులు అధికమయ్యాయని, పోలీసులు దాడులకు పాల్పడిన వారికే కొమ్ముకాస్తూ బాధితులపై చర్యలు తీసు కుంటున్నారని అనంతపురం జిల్లా టిడిపి నేతలు ఆందోళన వ్యక్తం చేశారు.వైశ్యులకు ఎవరు ఏమి చేశారో వెల్లం పల్లి చర్చకు సిద్ధమా..? డాక్టర్ సెల్ అద్యక్షురాలు డాక్టర్ హిమబిందు ప్రశ్నించారు .వైసీపీ నాయకులు, ప్రజా ప్రతినిదులు వీధి రౌడీల్లా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ పాలనలో ఆర్యవైశ్యులకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.

## ఓడినా జగిత్యాల అభివృద్ధికి కృషి

**జగిత్యాల** తాను ఓడిపోయినా జగిత్యాల అభివృద్ధికి కృషి చేస్తానని ... కాంగ్రెస్ ఏ బాధ్యత అప్పగించిన శిరష వహిస్తానని నేను ఎప్పడు పదవుల కోసం పాకులాడలేదరి ఎమ్మెల్సీ టి. జీవన్రెడ్డి అన్నారు... జగిత్యాల బరిలో నిలిచి ఓటమి చెందిన తర్వాత జగిత్యాలలోని ఆయన నివాసంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు.. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆస్థిర పరచటానికి ఇప్పటి నుంచే కుట్ర జరుగుతుందని.. కడియం శ్రీహరి వ్యాఖలే నిదర్శనమన్నారు.. దీనికి కేంద్రంలో భాజపా పాత్ర ఉండకపోలేదన్నారు. కాంగ్రెస్ పార్టీలో అంతా ఐఖ్యంగా ఉన్నామన్నారు... కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ జరుపుతామని అయితే తుమ్మటి హెట్టి ద్వారా ప్రాజెక్టును మార్చి నిర్మాణం చేస్తే 10 వేల కోట్లలో పూర్తి చేయవచ్చన్నారు..

## నిండు కుండల్లా రిజర్వాయర్లు

**తిరుపతి** ఏపీని భారీ వర్షాలు అతలాకుతలం చేస్తున్నాయి.కురుస్తున్న వర్షాలతో ఎగువ ప్రాంతాల నుంచి వరద నీరు లొత్తు ప్రాంతాలకు ప్రవహిస్తోంది.దీంతో రిజర్వాయర్లన్నీ నిండుకుండలా దర్శనమిస్తున్నాయి.

ఈ క్రమంలో ప్రమాదపు అంచులో ఉన్న రిజర్వాయర్ల గెటు ఎత్తి వేస్తున్నారు అధికారులు.తిరుపతి పరిసరాల్లో ఏకైక సాగునీటి వనరుగా వున్న మల్లెమడుగు ప్రాజెక్టు ప్రమాదపుటంచులకు చేరుకుంది.భారీగా వరద నీరు చేరుకోవడంతో నీటిని విడుదల చేస్తున్నారు

## ఆర్యవైశ్యులంటే కులం కాదు.. ఒక కుటుంబం

**- రాజ్యసభ మాజీ సభ్యుడు టి.జి వెంకటేష్**

**- అంతా కలిసి ఉండి సమస్యలు తీర్చుకోవాలి**



**కర్నూలు :** ఆర్యవైశ్యులంటే ఒక కులం కాదని.. ఒక కుటుంబం అని రాజ్యసభ మాజీ సభ్యుడు టి.జి వెంకటేష్ అన్నారు. ఆదివారం నగర శివారులోని గాయత్రీ గోశాలలో ఆర్యవైశ్యుల ఆత్మీయ సమ్మేళనం.. కార్తీక మాస వనభోజన మహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టి.జి వెంకటేష్ తో పాటు టి.జి భరత్, సోమిశెట్టి వెంకటేశ్వర్లు, ఆర్యవైశ్య సంఘాల ప్రతినిధులు, ఆర్యవైశ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టి.జి వెంకటేష్ మాట్లాడుతూ ఆర్యవైశ్యులందరినీ ఒక చోట చూస్తుంటే చాలా సంతోషంగా ఉందన్నారు. కార్తీక మాసంలో ఇలాంటి గొప్ప కార్యక్రమం నిర్వహించిన నిర్వాహకులకు ఆయన అభినందనలు తెలిపారు. దేశంలో ఆర్యవైశ్యులకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉందన్నారు. మనమంతా కలిసి ఉంటే ఎలాంటి కష్టాలు వచ్చినా పరిష్కరించుకోవచ్చన్నారు. రాబోయే రోజుల్లో ఆర్యవైశ్యుల నాయకత్వాన్ని బలపర్చుకోవడం చాలా ముఖ్యమన్నారు. అప్పుడే అభివృద్ధితో పాటు తగిన గౌరవం ఉంటుందన్నారు. మన కుటుంబంలో ఏమైనా ఇబ్బందులుంటే సర్దుకుపోవాలన్నారు.అనంతరం టి.డి.పి ఇంచార్జి టి.జి భరత్ మాట్లాడుతూ ఆర్యవైశ్యుల ఐక్యత చాటాలని పిలుపునిచ్చారు. ఎంతో పవిత్రమైన గోశాలలో కార్తీన వన భోజనం కార్యక్రమం జరగడం గొప్ప విషయమన్నారు. ప్రతి ఒక్కరూ తమ పిల్లల్ని గోసేవ చేసేలా ప్రోత్సహించాలని కోరారు. 850 పైన గోవులు ఉండే ఈ గోశాల రాష్ట్రంలోనే పేరొందిందన్నారు. ఇక ఇలాంటి గొప్ప వేదికలో మీ అందరి దీవెనలు తాను కోరుకుంటున్నట్లు భరత్ ఆర్యవైశ్యులను ఉద్దేశించి మాట్లాడారు. ఆర్యవైశ్యులకంటూ ఒక గుర్తింపు కావాలంటే మనఐక్యత చూపించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అప్పుడే ఏ ప్రభుత్వమైనా, ఏ రాజకీయ పార్టీ అయినా మనకు తగిన గౌరవం ఇస్తుందని తెలిపారు. రానున్న ఎన్నికలను టార్గెట్ చేసి ఆర్యవైశ్యుల్లో దాదాపు 20 శాతం ఓట్లు తొలగించినట్లు చెప్పారు. ఇక వచ్చే ఎన్నికల్లో ఆర్యవైశు ్యలందరూ ఆలోచించి మంచి చేసే వ్యక్తిని ఎన్నుకోవాలని సూచించారు. ప్రజలకు మంచి చేసేది ఎవరో తెలుసుకోవాలన్నారు. ఓటు వేసే ఒక్క రోజు కష్టపడితే.. ఐదేళ్లు సంతోషంగా తాను చూసుకుంటానని చెప్పారు. ఇండస్ట్రీస్ తీసుకొచ్చే కెపాసిటీ తనకు ఉందని.. ఇక్కడకు కంపెనీలు వస్తే యువతకు ఉద్యోగ అవకాశాలు పుష్కలంగా వస్తాయని వివరించారు. తాను గెలిస్తే ఒక వ్యక్తికి లాభం రాదని.. మొత్తం కర్నూలు బాగుపడుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో భాగంగా చిన్నారులు నిర్వహించిన సాంస్రుతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. లలితా పీఠం సుబ్బుస్వామి ఆధ్వర్యంలో శివపార్వతులకు సప్త హారతుల కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. అనంతరం లక్కిడిప్ నిర్వహించి అందులో గెలిచిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘాల పెద్దలు, ఆర్యవైశ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పేదల ఇళ్లు ఇంకా ఇవ్వలేదు

**ఇబ్రహీంపట్నం** గృహనిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్, ప్రభుత్వం పేదవాడికి సమాధానం చెప్పాలని మైలవరం నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ నూతులపాటి బాల అన్నారు. గత ప్రభుత్వం లో 5 నుండి 10 శాతం పూర్తికాని ఇళ్ళు ఈ ప్రభుత్వం వచ్చి 4సంవత్సరాల 9నెలలైనా ఇవ్వలేదు. 50వేల రూపాయలు కట్టిన లబ్దిదారులు చేసిన అప్పుకు వడ్డీలు కడుతున్నారు. ప్రభుత్వం ఇచ్చే 180000 రూపాయలు ఇంటికి ఒక్కొక్క లబ్దిదారుడు నాలుగు లక్షలు నష్టపోవాలా? ప్రధాని నరేంద్ర మోడీ పథకాలను నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి గడపకి తీసుకెళతాం. పదవి ఉన్నా లేకున్నా ప్రజల సేవ కోసమే పని చేస్తామని అన్నారు.

## నక్కల కాలువను పరిశీలించిన మంత్రి కాకాణి

**నెల్లూరు** నెల్లూరు జిల్లా ముత్తుకూరు మండలం పొట్టెంపాడు గ్రామం వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న నక్కల కాలువను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి పరిశీలించారు. మిచాంగ్ తుఫాన్ ప్రభావంతో జిల్లావ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కోరడంతో వాగులు వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. నక్కల కాలువ పరిసర ప్రాంతాల్లో లోతట్టు ప్రాంతాల్లో మునిగిన పంటలను కూడా మంత్రి కాకాని పరిశీలించారు. అనంతరం మంత్రి కాకాని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మిచౌగ్ తుఫాన్ పై తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హరి నారాయణ్ ూఖ తిరుమలేశ్వర్ రెడ్డి వైద్య ఆరోగ్యశాఖ విద్యుత్ శాఖ మరియు వివిధ శాఖలకు సంబంధించిన జిల్లా ఉన్నతాధికారులు ఈ సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు.

## తిరుపతి జిల్లాలో పలు గ్రామాలు జలదిగ్బంధం

**తిరుపతి** సత్యవేడు నియోజకవర్గంలో తుఫాను తీవ్ర ప్రభావం చూపుతోంది.గాలుల తీవ్రత గంట గంటకు పెరుగుతోంది. పెనుగాలుల తీవ్రతకు చెట్లు,విద్యుత్ స్తంభాలు నెలకొరుగుతున్నాయి. వాగులు వంకలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి.తిరుపతి చెన్నై జాతీయ రహదారిపై పలుచోట్ల చెట్లు నేల కూలడంతో ట్రాఫిక్ సమస్య వాహనదారులు పూర్తిగా ఇబ్బందులు గురవుతున్నారు.ప్రధానంగా వరదయ్యపాలెం మండల కేంద్రంతో పాటు అనిల్ సెంటర్, అవంతి సెంటర్ నీటిమయంగా మారాయి. బి.జి.ఆర్ ఎస్టి కాలనీ, కలెత్తూర్ ఎస్టి కాలనీ, చావాలి సుమారు 10 గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకుని రాకపోకలు నిలిచిపోయాయి.వరదయ్యపాలెం మండల కేంద్రం చుట్టూ ఉన్న పాములు కాలువ, సున్నపు కాలువ , కదూరు క్రాస్ కాలువల్లో నీటి ప్రవాహం గంట గంటకు ఉధృతంగా మారుతుంది. దీంతో శ్రీకాళహస్తి వైపు నుంచి నుంచి వచ్చే వాహనాలకు రాకపోకలను అధికారులు ఆపేశారు.నాగలాపురం మండలం టీపీపాలెం వద్ద ఉన్న గొడ్డేరు వాగు ఉదృతంగా ప్రవహిస్తుండడంతోఆమార్గంలోని సుమారు 15 గ్రామాలకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి.నియోజకవర్గంలోని అరుణానధి పరవళ్ళుతొక్కుతోంది.అరుణానధి ప్రవాహ ఉధృతికి నారాయణవనం సముదాయం గ్రామం వద్ద కాజువేపై వరద నీరు భారీగా ప్రవహిస్తూ ఉండడంతో రాకపోకలు ఆగిపోయాయి.కేవీబి పురం మండలం లోని కాలంగి రిజర్వాయర్లో నీటిమట్టం పెరుగుతుండడంతో ముందస్తు జాగ్రత్తలో భాగంగా అధికారులు రిజర్వాయర్ చెందిన ఎనిమిది మినీగేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు.

దీంతో కాలంగి పరివాహక ప్రాంతంలోని కేవీబీపురం, బుచ్చినాయుడుకండ్రిగ, సూళ్లూరుపేట మండలాల్లో గ్రామాల్లోని గ్రామాల ప్రజలను అధికారుల అప్రమత్తం చేశారు.అదేవిధంగా పిచ్చాటూరు మండలంలోని ఆరణియర్ ప్రాజెక్ట్....సామర్థ్యంబి 31 అడుగులుకాగాప్రస్తుతం నీటి నిలువ దాదాపు 25 అడుగులకు చేరింది. 28 అడుగులకు చేరుకుంటే గేట్లు ఎత్తివేసే అవకాశాలు ఉన్నట్లు అధికారులు తెలిపారు.మరోవైపు అరణి యార్ ప్రాజెక్టుకు వరద నీరు భారీగా పెరుగుతున్నాడంతో గేట్లనెత్తి నీటిని విడుదల చేసెందుకు అధికారులు ఏర్పాటు చేశారు. దీంతో లోతట్టు ప్రాంత ప్రజలకు అప్రమత్తం చేస్తూ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.

## విద్యుత్ సంస్థల సీఎండి ప్రభాకర్ రావు రాజీనామా

**హైదరాబాద్** తెలంగాణ విద్యుత్ సంస్థల సీఎండీ ప్రభాకర్ రావు తన పదవికి రాజీనామా చేశారు. వ్యక్తిగత కారణాలతోనే రాజీనామా చేస్తున్నట్లు మంగళవారం ఉదయం మీడియాకు వెల్లడించారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారిన వెంటనే ట్రాన్స్ కో, జెన్ కో సీఎండీ ప్రభాకర్ రావు రాజీనామా చేయడం గమనార్హం. గతంలో టీఆర్ఎస్ ప్రభుత్వం (ఇప్పటి బీఆర్ఎస్) హయాంలో ప్రభాకర్ రావు ట్రాన్స్ కో, జెన్ కో సీఎండీగా బాధ్యతలు చేపట్టారు.సీఎండీ వంటి కీలక పోస్టులో ఐఏఎస్ అధికారులను నియమిస్తుంటారు. అయితే, టీఆర్ఎస్ సర్కారు మాత్రం రిటైర్డ్ ఐఏఎస్ ప్రభాకర్ రావును సీఎండీగా నియమించింది. అప్పటి నుంచి ఆయన పదవీ కాలం ముగిసిన ప్రతిసారీ ప్రభుత్వం రెండేళ్లపాటు పొడిగిస్తూ వచ్చింది. తాజాగా జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమితో కేసీఆర్ సీఎం పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ట్రాన్స్ కో, జెన్ కో సీఎండీ ప్రభాకర్ రావు బాధ్యతల నుంచి తప్పుకోవడంపై చర్చ జరుగుతోంది.

## రాష్ట్ర కార్పొరేషన్ల చైర్మన్ల రాజీనామా

**హైదరాబాద్** ఎన్నికల్లో భారాస ఓటమి నేపథ్యంలో తెలంగాణలోని వివిధ కార్పోరేషన్ల చైర్మన్ లు రాజీనామాలు చేసారు. వారి రాజీనామా లేఖలను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి పంపారుర. తెలంగాణ పునర్నిర్మాణం లో మాకు అవకాశం కల్పించిన కేసీఆర్ కు కృతజ్ఞతలు. రానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి బీ ఆర్ ఎస్ అధ్యక్షులు కేసీఆర్ ,బీ ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదేశాల కనుగుణంగా పని చేస్తామని పేర్కోన్నారు. డా .దూది మెట్ల బాలరాజ్ యాదవ్ రవీందర్ సింగ్ ,డా .వాసుదేవ రెడ్డి ,మన్నే క్రిశాంక్ ,గెల్లు శ్రీనివాస్ యాదవ్ ,పల్లె రవికుమార్ గౌడ్ ,పాటి మీద జగన్ మోహన్ రావు ,అనిల్ కూర్మాచలం ,గజ్జెల నగేష్ ,మేడె రాజీవ్ సాగర్ ,డా .ఆంజనేయులు గౌడ్ ,సతీష్ రెడ్డి ,రామచంద్ర నాయక్ ,గూడూరి ప్రవీణ్ ,వాల్యా నాయక్ తదితరులు రాజీనామాలు చేసారు.

## జూపల్లి గెలుపుకోసం పనిచేసిన వెన్న చర్ల గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు



**నాగర్ కర్నూల్** వెన్న చర్ల గ్రామ ప్రజలు జూపల్లి కృష్ణారావు గెలుపు కోసం.గ్రామ ప్రజలందరూ.పని చేసినందుకు ధన్యవాదములు గ్రామపంచాయతీ నుండి వెన్న చర్ల గ్రామ బస్టాండ్ వరకు భారీ ర్యాలీగా బయలుదేరి అక్కడ సభను ఉద్దేశించి.ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ మాట్లాడుతూ.గ్రామంలో ప్రజల, కష్ట సుఖాలు, ఎవరికి ఏ ఆపద వచ్చినా ఎలాంటి సమయంలోనైనా అందరి కోసం పనిచేయడం జరిగింది.అలాగే గ్రామ అభివృద్ధి కోసం మాజీ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు మా మీద నమ్మకంతో..... మన గ్రామ అభివృద్ధి కోసం కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయించారు.గ్రామ అభివృద్ధి కోసం ఎంతో తోడ్పడ్డారు.అని అన్నారు.వెన్న చర్ల గ్రామంలో డబల్ సిసి రోడ్డు, గ్రామపంచాయతీ బిల్డింగు బీసీ వెల్ఫేర్ హాస్టల్ బిల్డింగ్, వెటర్నరీ బిల్డింగు , గ్రంథాలయం బిల్డింగు మీసేవ బిల్డింగు ఆర్టిసి బస్టాండ్ బిల్డింగు రైతు వేదిక, స్కూల్ బిల్డింగులు, మంచినీటి సమస్య కోసం బాధపడుతున్నటువంటి మన గ్రామ ప్రజల కోసం.దాదాపుగా మన గ్రామంలో మహిళలు దారి పొడవునా కిలోమీటర్ నుంచి రెండు కిలోమీటర్ల దూరం వెళ్లి మంచినీటి కోసం వెళ్లి బారులు తీరి.వాటర్ ట్యాంకీలతో వాటర్ తెచ్చుకొని తాగుతున్న రోజుల్లో.మేము కష్టపడి దాదాపుగా ×ఆరు బోర్లు వేసి మన గ్రామానికి మంచినీటి సమస్య తీర్చాము. ఏ రాష్ట్రంలో ఎవరికి ఎలాంటి ఆపద వచ్చినా,ఎంత దూరమైనా వెళ్లి.అందరి బాగు కోసం పనిచేసేటటువంటి మమ్మల్ని విశ్వసించకపోవడం మాకు చాలా బాధనిపించింది అని తెలిపారు. మమ్మల్ని అన్ని గ్రామాల.నాయకులు.నమ్మి.మన నాయకత్వాన్ని బలపరుస్తుంటే మన గ్రామంలో బలహీనపరచడం చాలా బాధాకరమైన విషయం అని అన్నారు. ఇలాంటి విషయం ఎప్పుడూ కూడా మళ్ళీ పునరావృతం కావద్దని.అలాగే ఎవరు ఓటు వేసినా.ఓటు వేయకపోయినా అందరూ నా వాళ్ళే అనే.సద్భావన గుణంతో నడుచుకుంటామని తెలియజేసారు. గ్రామ ప్రజలు ఇప్పటినుంచి అయినా.మా మీద ఖచ్చితంగా నమ్మకం ఉంచి.మీరు తీసుకున్న నిర్ణయాన్ని మేము కూడా విశ్వసిస్తాము. కావున రాబోయే రోజుల్లో మన గ్రామానికి ఇంకా అభివృద్ధి వైపు నడిపిస్తాం,కావున మా నాయకత్వం మీద ఖచ్చితంగా నమ్మకం ఉంచాలని... అలాగే గ్రామ ప్రజలందరి అభివృద్ధికి కృషి చేస్తాము విజ్ఞప్తి చేశారు...ఈ కార్యక్రమం లో ×గ్రామ సర్పంచ్ డి.రాధ బాలస్వామి, ఎంపీటీసీ డి. రవికుమార్, మాజీ డిప్యూటీ సర్పంచ్ జి. పర్వతాలు,గ్రామ కోఆప్షన్ మెంబెర్ జమ్ముల శ్రీధర్ రెడ్డి, వార్డ్ మెంబెర్ బై రాముడు, గ్రామ పెద్దలు, గ్రామ మహిళలు, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం, జనసేన పార్టీల ఆధ్వర్యంలో వైఎస్ఆర్ నగర్‌లో జల దీక్ష

**నెల్లూరు** తెలుగుదేశం పార్టీ మరియు జనసేన పార్టీల సంయుక్త ఆధ్వర్యంలో నెల్లూరు గ్రామీణ నియోజకవర్గం పరిధిలోని స్థానిక వైఎస్ఆర్ నగర్ లో జలదీక్ష కార్యక్రమాన్ని సోమవారం ఈ సందర్భంగా టిడిపి, జనసేన ప్రతినిధులు మాట్లాడుతూఆదాల అభివృద్ధి ఎక్కడ అంటూ నినాదాలతో వైఎస్ఆర్ నగర్ లో హోరెత్తించారు.

కనీసం నడవడానికి కూడా రోడ్లు లేని దుస్థితిలో వైఎస్ఆర్ నగర్ ఉందన్నారు.తాగడానికి నీళ్లయిన ఏర్పాటు చేయండి అంటూ లబోదిబోలాడుతున్న వైఎస్ఆర్ నగర్ స్థానికుల ఆకలి దప్పుల కేకలు వినపడలేదా అని ప్రశ్నించారు. తుఫాను నేపథ్యంలో కనీసం పట్టించుకున్న నాధుడు కూడా లేదంటున్న వైఎస్ఆర్ నగర్ ప్రజలు. గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు కారణంగా వైయస్సార్ నగర్ లో ఇల్లు కూలిపోవడంతో అక్కడ నుండి కొన్ని కుటుంబాలు వలసలు పోతున్నాయని తమ ఆవేదన వ్యక్తపరిచారు.వారి సమస్యలను తెలుసుకున్న తెలుగుదేశం మరియు జనసేన పార్టీ నాయకులు అక్కడ నీళ్లల్లో కూర్చొని నిరసన తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు నీటి పన్ను మినహాయింపు

**పత్తికొండ** పత్తికొండ పట్టణంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్వసభ్య సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. గ్రామపంచాయతీ పరిధిలో పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తున్న కార్మికులకు నీటి పన్ను మినహాయింపును సమావేశంలో తీర్మానించారు. మంచినీటి సరఫరా, వీధి దీపాలు, పారిశుధ్యం గురించి చర్చించారు. గ్రామ సర్పంచ్ కొమ్ము దీపిక, గౌరవ సలహాదారురాలు యస్. నాగరత్నమ్మ, పంచాయతీ కార్యదర్శి నరసింహులు, పంచాయతీ సిబ్బంది, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు నీటి పన్ను మినహాయింపు



**పత్తికొండ** పత్తికొండ పట్టణంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్వసభ్య సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. గ్రామపంచాయతీ పరిధిలో పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తున్న కార్మికులకు నీటి పన్ను మినహాయింపును సమావేశంలో తీర్మానించారు. మంచినీటి సరఫరా, వీధి దీపాలు, పారిశుధ్యం గురించి చర్చించారు. గ్రామ సర్పంచ్ కొమ్ము దీపిక, గౌరవ సలహాదారురాలు యస్. నాగరత్నమ్మ, పంచాయతీ కార్యదర్శి నరసింహులు, పంచాయతీ సిబ్బంది, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# అమర జవాన్లకు నివాళులు

**విశాఖపట్నం** నేవీ డే వేడుకల్లో భాగంగా విశాఖ బీచ్ రోడ్లోని 1971 యుద్ధ విజయ స్థూపం వద్ద అమర జవాన్లకు తూర్పు నావికా దళం నివాళులు అర్పించారు. అమర్ జవాన్ జ్యోతి ముందు పుష్పగుచ్ఛాలు ఉంచి వారి త్యాగాలు గుర్తు చేసుకు న్నారు.నావి కాదళాధిపతి రాజేష్ పెందేకర్ ఆయ నతో పాటు జిల్లా కలెక్టర్ మల్లికార్జున రావు నేవీ సిబ్బంది నివాళులర్పించారు.ఈ సందర్భంగా అమర వీరుల త్యాగాలను స్మరించుకున్నారు.

# కోవెలకుంట్లలో వరుస దొంగతనాలు

**- బెంబెలుతున్న ప్రజలు**

**నంద్యాల** కోవెలకుంట్ల పట్టణంలోని పోస్టాఆఫిసులో దొంగలు పడ్డారు. పోస్ట్ ఆఫీస్ మెయిన్ గేటు తాళాలు పగలగొట్టి కార్యాలయంలోకి ప్రవేశించిన దొంగలు, ఇనుప బీరువాను పగలగొట్టి అందులో ఉంచిన రెండు లక్షల 90 వేల రూపాయల నగదును ఎత్తుకెళ్లారు. మంగళవారం ఉదయం యధావిధిగా పోస్ట్ ఆఫీస్ కు వచ్చిన ఉద్యోగులు ప్రధాన గేటుకు వేసిన తాళం పగలగొట్టి ఉండడానికి చూసి, చోరీ జరిగిందన్న విషయం తెలుసుకొని పోలీసులకు ఫిర్యాదు చేశారు. స్ట్రాంగ్ రూమ్ లో భద్రపరిచిన బీరువాలో తనిఖీ చేసారు. అందులోనే ఉంచిన రూ. 2.90 లక్షలు చోరీకి గురైన విషయం బయటపడింది. పోస్ట్ మాస్టారు గురువయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.
కోవెలకుంట్ల పట్టణంలో ఆరు నెలల క్రితం ప్రముఖ స్వీట్ స్టాల్ యజమాని ఇంట్లో భారీ చోరీ జరిగింది. అయితే ఇంతవరకు పోలీసులు దొంగలను పట్టుకోలేక పోయారు. అంతేకాక అపోలో మెడికల్ స్టోర్ , డాక్టర్ రామ్ రెడ్డి ఇంట్లో ,ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న ఓ ఇంట్లో, గడ్డ వీధిలో ఓ ఇంట్లో, బీనుపాడు గ్రామంలో ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఇంట్లో వరుస చోరీలు చోటు చేసుకున్నాయి. దీంతో ఇళ్లకు తాళాలు వేసి ఊర్లోకి వెళ్లాలంటే కోవెలకుంట్ల పట్టణంలో ప్రజలు భయాందోళన గురవుతున్నారు ....

# సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి



**విజయనగరం** సమగ్ర శిక్ష అభియాన్ లో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను ప్రభుత్వం రెగ్యులర్ చేయాలని కోరుతూ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జేఏసీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆవేదన దీక్ష పేరుతో నిరసన చేపట్టారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ కాసేపు రాస్తారోకో నిర్వహించారు.
ఈ సందర్భంగా జేఏసీ కార్యదర్శి కాంతారావు మీడియాతో మాట్లాడుతూ, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికల అప్పుడు ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. గత మూడు నెలలుగా జీతాలు చెల్లించడం లేదని, తక్షణం జీతాలు విడుదల చేయాలని కోరారు. మినిమం టైం స్కేల్ ను అమలుపరుస్తామని జీవోలు విడుదల చేసి వాటిని అమలు చేయడంలో విఫలమయ్యారని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగులు సమస్యలను తక్షణం పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# జనావాసంలో మద్యం దుకాణాన్ని తొలగించాలి

**విజయనగరం** జనాలు నివసించే ప్రాంతంలో ప్రభుత్వం మద్యం దుకాణం ఏర్పాటు చేయడం ఆ మద్యం దుకాణాన్ని తీసివేయాలని జనసేన పార్టీ నెల్లిమర్ల నియోజకవర్గం నాయకురాలు లోకం మాధవి కోరారు. ఈ మేరకు విజయనగరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ సెల్లో ఫిర్యాదు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ నెల్లిమర్ల నియోజకవర్గం అల్లాడ పాలెం గ్రామంలో జనావాసాల మధ్య ప్రభుత్వ మద్యం దుకాణం ఏర్పాటు చేశారని దీనివల్ల స్థానిక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం మద్యం దుకాణం తక్షణం ఆ ప్రాంతం నుండి మార్చాలని డిమాండ్ చేశారు. దీనిపై జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేశామని, చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ అధికారులకు కలెక్టర్ ఆదేశించినట్లు తెలిపారు. మద్యం దుకాణం పెట్టడమే కాకుండా అక్కడ మందు బాబులకు బెంచీలు వేసి మరి మద్యం సేవించేందుకు ఏర్పాటు చేయడంతో స్థానిక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు తక్షణం సమస్యను పరిష్కరించకపోతే గ్రామస్తులు తో కలిసి ఆందోళన చేపడతామని తెలిపారు.

# బాధ్యతాయుత ప్రతిపక్షంగా వుంటాం

**- ఎమ్మెల్సీ తాత మధు**

**ఖమ్మం** తెలంగాణ రాష్ట్రంలో జరిగిన ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ కి అనుకూలంగా వచ్చాయి. బి.ఆర్.ఎస్ పార్టీ గెలుపు కోసం అహోరాత్రులు కష్ట పడిన వారికి ధన్యవాదాలని ఎమ్మెల్సీ తాత మధు అన్నారు. సోమవారం బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.నూతనంగా ఎన్నికైన శాసనసభ్యులకు శుభాకాంక్షలు. రాష్ట్రం కోసం పోరాటాలు చేసిన చరిత్ర మాది. 75 ఏళ్లు గా చేయలేని పనులు బి.ఆర్.ఎస్ చేసింది. రాష్ట్ర సంక్షేమం కోసం ఓ బాధ్యత కల్గిన ప్రతీ పక్షా పాత్ర పోషిస్తాం. మా ఎమ్మెల్యే లు, ఎంపి లు జిల్లా అభివృద్ధి కి కృషి చేశారు. కాంగ్రెస్ కూడా అదే తరహా లో కాంగ్రెస్ కృషి చేస్తుందని ఆశిస్తున్నాని అన్నారు.కాంగ్రెస్ 6 గ్యారంటీ లు అమలు కు ఇచ్చిన హామీ అమలు శ్రీకారం చుట్టాలి. ప్రజా స్వామ్య వ్యవస్థ లో ప్రజా తీర్పు గౌరవం ఇస్తున్నాం. ప్రజలు ఏమీ కోరుకుంటే అదీ జరుగుతుంది. రాబోవు కాలంలో మా టీమ్ అందరం అన్ని వర్గాల, ప్రజా సమస్యలపై పోరాడుతాం. విలక్షణ తీర్పు ఇచ్చిన భద్రాచలం ప్రజలకు దన్యవదాలని అన్నారు.

# పెద్దపల్లిలో ఓడినా నైతికంగా ఎంతో మనో ధైర్యాన్ని ఇచ్చింది

**- నాకు వచ్చిన ప్రతి ఓటు ఎంతో విలువైనది**

**- న్యూ ఇండియా పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ జనగామ తిరుపతి**

**కమాన్ పూర్** తెలంగాణలో శాసనసభకు జరిగిన సాధారణ ఎన్నికలలో పెద్దపల్లిలో తను ఓడినా నైతికంగా గెలిచినా అని ఈతీర్పు ఎంతో మనో ధైర్యన్ని ఇచ్చింది అని న్యూ ఇండియా పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ జనగామ తిరుపతి అన్నారు. మార్పుకోసం ఒక్క అడుగు నినాదంతో ప్రజల్లోకి వెళ్ళిన తనకు వచ్చిన ప్రతి ఓటు ప్రజాస్వామ్యబద్ధంగా మరియు స్వచ్ఛందంగా స్వతంత్రంగా వచ్చినవి అని అవి తనకు ఎంతో విలువైనవిగా భావిస్తాను అని అన్నారు. ఓటమిని అంగీకరిస్తూనే ప్రజలు ఇచ్చిన ఈతీర్పు తనకు వెయ్యి ఏనుగుల బలాన్ని ఇచ్చింది అని దీనిని గౌరవిస్తు శిరసావహిస్తాను అని అన్నారు.

సమాజంలో మార్పు కోసం, సామాజిక చైతన్యం కోసం న్యూ ఇండియా పార్టీ నుండి పెద్దపల్లి నియోజవర్గం అసెంబ్లీ కి పోటి చేసినా అని అన్నారు. తను ఓడినా ప్రజల పక్షాన ఉంటూ సామాన్య ప్రజల ఆర్థిక స్వేచ్ఛ కోసం పోరాటం చేస్తా అని న్యూ ఇండియా పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ మరియు పెద్దపల్లి నియోజక వర్గ అభ్యర్థి జనగామ తిరుపతి ప్రకటించారు. అంబేద్కర్ కల్పించిన అమూల్యమైన ఓటు హక్కును తనకు వేసిన ప్రజలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాసేవ చేస్తాను అని న్యూ ఇండియా పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ జనగామ తిరుపతి తెలిపారు.

# పెద్ద దోర్నాలలో కాంగ్రెస్ సంబరాలు

**ఒంగోలు** ప్రకాశం జిల్లా పెద్ద దోర్నాల మండలంలోని స్థానిక నటరాజ్ సెంటర్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ విజయ దుందుభి మోగించిన సందర్భంగా పెద్ద దోర్నాల మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుచిట్యాల శ్రీకాంత్ రెడ్డి, షేక్ రసూల్, కొటారు కొండయ్య, ఆధ్వర్యంలో సంబరాలు అంబరాన్ని అంటాయి, ఈ సందర్భంగాకాంగ్రెస్ నాయకులు స్థానిక బస్టాండ్ సెంటర్లో గల దివంగత నేత మాజీ ముఖ్యమంత్రివర్యులు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలతో ఘన నివాళులు అర్పించిన అనంతరం బాణాసంచా పేల్చి, మిఠాయిలు పంచుకున్నారు
ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా ఓబీసీ చైర్మన్ డీకే మస్తాన్, నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు సొంటి శ్రీనివాసరెడ్డి, ఒద్దుల చంద్రశేఖర్ రెడ్డి, చిట్యాల వెంకట్రామిరెడ్డి, జెడ్డా పోలురాజు, జడ్డాయోహన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు

## రామాయంపేటలో కాంగ్రెస్ నేతల

# విజయోత్సవ బైక్ ర్యాలీ.. సంబరాలు

**మెదక్** మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలో మెదక్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మైనంపల్లి రోహిత్ రావు ఎమ్మెల్యేగా గెలుపొందడం పట్ల రామాయంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ రామాయంపేట పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించి మెదక్ చౌరస్తాలో టపాకాయలు కాల్చి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి సుప్రభాత్రావు, పల్లె రాంచందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకోజు దామోదర్, అల్లాడి వెంకటేష్,నాగులు,శ్రీధర్ రెడ్డి జహీరుద్దీన్, రమేష్ రెడ్డి,సాగర్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రామాయంపేట మున్సిపాలిటీ అభివృద్ధి కొరకు కృషి చేస్తాం

**- బిఆర్ఎస్ నాయకులు**

**రామయంపేట** మెదక్ జిల్లా రామాయంపేట పట్టణం లో బీఆర్ఎస్ నాయకులు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొన్న జరిగిన శాసనసభ ఎన్నికలలో ప్రజల తీర్పును స్వాగతిస్తున్నామని అన్నారు.ఓడిన,గెలిచినా ప్రజల మధ్యన ఉండి,మున్సిపాలిటీలో ప్రజల అభివృద్ధి కోసం కృషి చేస్తామన్నారు.కొత్తగా ఎమ్మెల్యే గా గెలిచిన కాంగ్రెస్ అభ్యర్థి రోహిత్ రావుకు శుభాకాంక్షలు తెలియచేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు గజవాడ నాగరాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ సరాఫ్ యాదగిరి, కౌన్సిలర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నరసాపురం తీరంలో ఈదురు గాలులు

**నరసాపురం** తుఫాన్ ప్రభావంతో పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం తీర ప్రాంతంలో ఆదివారం రాత్రి నుంచి వర్షంతో పాటు బలమైన ఈదురు గాలులు వీస్తున్నా యి. దీంతో కొన్ని గ్రామాలలో విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఇటు సముద్రంలో అలలు ఎగిసి పడుతున్నాయి. సముద్ర వేటను నిషేధించడంతో వేటకు వెళ్ళిన బొట్లన్నీ తూర్పుగోదావరి జిల్లా అంతర్వేది తీరానికి చేరుకుంటున్నాయి. మొగల్తూరు మండలం పేరుపాలెం బీచ్ లో సందర్శకుల రాకను నిలిపివేశారు. నర్సాపురం సబ్ కలెక్టర్ తాసిల్దార్ కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు చేశారు. మరోవైపు కోసిన ధాన్యాన్ని రైతులు ఒబిడి చేసుకుంటున్నారు.

# దళితవాడల్లో సమావేశాలు

**కడప** దేశ ప్రధాని నరేంద్రమోదీ ఎస్సీ సామాజిక వర్గానికి అధిక ప్రాధాన్యతనిస్తూ అమలు చేస్తున్న పథకాలను ఆయా వర్గాలు సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ నాయకులు పిలుపునిచ్చారు.బీజేపీ దేశ వ్యాప్తంగా తలపెట్టిన కార్యక్రమంలో భాగంగా ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో దళితవాడల్లో సమావేశాలు కొనసాగుతుఆన్నయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో బీజేపీ నాయకులు మాట్లాడుతూ కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఎస్సీల సమగ్రాభివృద్ధికి తగిన చర్యలు చేపడుతూ అనేక పథకాలు ప్రవేశ పెట్టిందన్నారు. ఎస్సీ వర్గాలకు మేలు చేయాలని సంకల్పించి హైదరాబాదులో ఎమ్మార్పీఎస్ నేత మందకృష్ణ మాదిగ చేపట్టిన ఏబీసీడీ వర్గీకరణకు సంబంధించి సమావేశంలో స్వయంగా నరేంద్రమోదీ పాల్గొనడం జరిగిందన్నారు. దళితుల అభివృద్ధికి బీజేపీ ప్రభుత్వం కట్టుబడి ఉందన్న విషయాన్ని ఆయా వర్గాలు తెలుసుకోవాలన్నారు. దేశ, రాష్ట్ర అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని గుర్తించి ప్రతి ఒక్కరూ నరేంద్ర మోదీకి తన వంతుగా మద్దతు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఆది వెంకటసుబ్బయ్యతోపాటు ఇతర బీజేపీ నాయకులు, దళిత ప్రముఖులు పాల్గొన్నారు.

# చేనేత వర్గాలకు అండగా వుండాలి

**కడప** మన సంప్రదాయ కళలు, వృత్తులను ఆదరిస్తూ చేనేత వర్గాలకు ప్రతి ఒక్కరూ తమవంతుగా అండగా నిలబడాలని కడప మార్కెట్యార్డు డైరెక్టర్ బంగారు నాగయ్య యాదవ్ పిలుపునిచ్చారు. శ్రీ కళాజ్యోతి హస్తకళాకారుల సంక్షేమ సొసైటీ ఆధ్వర్యంలో కడప నగరంలోని టీటీడీ కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన చేనేతలు, హస్తకళా రూపాల ప్రదర్శన, అమ్మకాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో మాధవరం చేనేతలు, శెట్టిగుంట కొయ్యబొమ్మలు, వనిపెంట ఇత్తడి వస్తువులు ఎంతో పేరుగాంచాయన్నారు. ఆయా వస్తు సామాగ్రితోపాటు దేశంలోని ఇతర రాష్ట్రాలకు చెందిన సంప్రదాయ హస్తకళా రూపాలను ఈ ప్రదర్శనలో ప్రజలకు అందుబాటులో ఉంచడం అభినందనీయమన్నారు. క్రిస్మస్, నూతన సంవత్సరం, సంక్రాంతి తదితర పండుగ సీజన్ను దృష్టిలో పెట్టుకుని ఈ ప్రదర్శన ఏర్పాటు చేయడాన్ని ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. నగర వాసులు ప్రదర్శనను ఆయా వస్తు సామాగ్రిని కొనుగోలు చేయాలని సూచించారు. అనంతరం ప్రదర్శన మేనేజర్ వెంకయ్య మాట్లాడుతూ దేశంలోని అన్ని రాష్ట్రాలకు చెందిన హస్త కళారూపాలను, వస్త్రాలను ఈ ప్రదర్శనలో ఉంచామని, ఈనెల 17వ తేది వరకు ప్రదర్శన ఉంటుందని తెలిపారు. నగర వాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ నేతలు, చేనేత, హస్త కళాకారులు, నగర ప్రముఖులు పాల్గొన్నారు.

# తాడిపత్రిలో ఉద్రిక్తత

**అనంతపురం** తాడిపత్రిలో హై టెన్షన్ నెలకొంది. నా ఇల్లు నా సొంతం అనే ప్రజా ఉద్యమం ద్వారా టిడ్కో ఇళ్ల వద్ద వంటావార్పు కార్యక్రమానికి జేసీ ప్రభాకర్ రెడ్డి పిలుపు ఇచ్చారు. ఈనేపథ్యంలో తాడిపత్రిలో టిడ్కో ఇళ్ళ వద్దకు లబ్ధిదారులతో కలిసి వెళ్లేందుకు జేసీ ప్రభాకర్ రెడ్డి, తనయుడు అస్మిత్ రెడ్డితో ర్యాలీగా బయలుదేరారు. పట్టణంలో ర్యాలీగా వెళ్తున్న జేసీ ప్రభాకర్ రెడ్డిని, అస్మిత్ రెడ్డిని పోలీస్ స్టేషన్ సమీపంలో పోలిసులు అదుపులోకి తీసుకోవడంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. టిడ్కో ఇళ్ల వద్దకు వెళ్లేందుకు పర్మిషన్ లేదని పోలీసులు అడ్డుకున్నారు. దీంతో జేసీ ప్రభాకర్ రెడ్డి పోలీసులతో వాగ్వాదానికి దిగారు.

# తన వ్యాఖ్యలను వక్రీకరించారు

## తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్



**చెన్నై:** సనాతన ధర్మంపై తన వ్యాఖ్యలను బీజేపీ వక్రీకరించిందని డీఎంకే నేత, తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్ ఆరోపించారు. కరూర్ జిల్లాలో జరిగిన యువ కార్యకర్తల భేటీలో ఉదయనిధి మాట్లాడుతూ గతంలో సనాతన ధర్మంపై తాను చేసిన వ్యాఖ్యలను ప్రస్తావించారు. మధ్యప్రదేశ్ ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్ర మోదీ గతంలో తాను సనాతన ధర్మంపై చేసిన వ్యాఖ్యలను తప్పుగా చిత్రీకరించారని ఆరోపించారు. తాను ఊచకోతకు పిలుపు ఇచ్చానని, తాను అనని మాటలను ప్రధాని తనకు ఆపాదించారని స్టాలిన్ ఆరోపించారు. తాను ఓ సదస్సుకు హాజరై కొద్ది నిమిషాలు మాట్లాడానని, ఎవరిపట్ల వివక్ష చూపకుండా అందరినీ సమానంగా చూడాలని తాను కోరానని గుర్తుచేశారు. అయితే తాను చేసిన వ్యాఖ్యలను కాషాయ నేతలు వక్రీకరించి యావత్ దేశం తన గురించి మాట్లాడుకునేలా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఓ స్వామిజీ తన తలపై రూ. 5-10 కోట్లు వెలకట్టారని అన్నారు. ప్రస్తుతం ఈ కేసు న్యాయస్థానం పరిధిలో ఉందని, న్యాయస్థానాల పట్ల తనకు విశ్వాసం ఉందని చెప్పారు. తాను చేసిన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలని కోరారని, కానీ తాను క్షమాపణ చెప్పేదిలేదని స్పష్టం చేశానన్నారు. తాను స్టాలిన్ కొడుకునని, కలైంజ్ఞర్ మనవడినని, తాను వారి భావజాలాన్ని మాత్రమే సమర్థిస్తున్నానని చెప్పాను.

# అవనిగడ్డలో అధికారులు అప్రమత్తం

**- తీవ్ర ఆందోళనలో రైతులు**

**అవనిగడ్డ** మిచాంగ్ తుఫాన్ మచిలీపట్నం వైపు దూసుకు వస్తుండటంతో అవనిగడ్డలో అధికారులు అప్రమత్తమైయారు. పంట చేతికి వచ్చే సమయంలో తుఫాను రావటంతో రైతులు తీవ్ర ఆందోళనలో వున్నారు. కోసిన దాన్యం మొత్తాన్ని రైస్ మిల్లులకు చేరవేయాలని ఇప్పటికే కలెక్టర్ ఆదేశాలు ఇచ్చారు. అవనిగడ్డ, కోడూరు, నాగాయలంక మండలాల్లో పునరావస కేంద్రాలను ఏర్పాటు చేసారు. వేటకు వెళ్ళిన మత్స్యకారులు అందరినీ వెనక్కు పిలిపించి వారిని అప్రమత్తం చేసారు. నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి మండలంలో కంట్రోల్ రూమ్ లో ఏర్పాటు చేసారు. తుఫాను దృష్ట్యా పాఠశాలలకు, కాలేజీలకు జిల్లా విద్యాశాఖ అధికారులు సెలవులు ప్రకటించారు. అవనిగడ్డ డిఎస్పి మురళీధర్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బందిని అప్రమత్తం చేసి ఎన్డీఆర్ఎఫ్ బృందాలను కూడా సిద్ధంగా ఉంచారు.

# దివ్యాంగులకు ఆత్మస్థైర్యం, మనోధైర్యం కల్పించే దిశగా రాష్ట్ర ప్రభుత్వ చర్యలు

**731 మంది దివ్యాంగులకు వివిధ రకాల ఉపకరణాల పంపిణీ**

**బద్వేలు** బద్వేల్ పట్టణంలోని బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా జిల్లా సమగ్ర శిక్షణ ప్రాజెక్టు అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో సామాజిక అధికారిత శివిర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలు గా ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారుడు నాగార్జున రెడ్డి హాజరయ్యారు. 731 మంది వికలాంగులకు వివిధ రకాల ఉపకరణాలను పంపిణీ చేసారు.ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం దివ్యాంగులకు ఆత్మస్థైర్యం మనోధైర్యం నింపే దిశగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుందని రానున్న కాలంలో వారి అభ్యున్నతకు మరింత పాటు పడుతుందని ఆయన తెలిపారు. ఎంపీ అవినాష్ రెడ్డి సహకారంతో 90 లక్షల రూపాయల ఎంపీ లార్డ్స్ నిధులతో దేశ చరిత్రలోనే గతంలో ఎప్పుడూ లేని విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనీ కడప జిల్లాలో దివ్యాంగుల ముఖాలలో చిరునవ్వే ప్రాధాన దేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని ఈ అన్నారు .
ప్రభుత్వ సలహాదారుడు నాగార్జున రెడ్డి మాట్లాడుతూ గతంలో కొద్దిమందికే ఉపకరణాకు ఇచ్చేవారని ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ప్రభుత్వంలో వేలాదిమంది దివ్యాంగులకు ఇలాంటి ఉపకారణాలు ఇవ్వడం ఇది ఒక చరిత్రని వీటిని సద్వినియోగం చేసుకొని జగనన్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని దివ్యాంగులును ఉద్దేశించి ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సగర కార్పొరేట్ చైర్మన్ రమణమ్మ, మున్సిపల్ అధ్యక్షుడు సుందరరామిరెడ్డి , మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకట కృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శి ఈగ యద్దారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ గోపాలస్వామి, గిద్దలూరు నియోజకవర్గ పరిశీలకుడు బంగారు శీనయ్య బద్వేలు జడ్పిటిసి వంకెల చిన్న పోలిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైమానిక శిక్షణా విమానం కూలి ఇద్దరు మృతి

**మెదక్** తూప్రాన్ ప్రాంతంలో సోమవారం ఉదయం కూలిన వైమానిక శిక్షణా విమానంనుంచి రెండు మృతదేహాలను పోలీసులు బయటకు తీసారు.
సమాచారం అందగానే దుండిగల్ ఎయిర్ ఫోర్స్ సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకున్నారు. మృతదేహాలను పోస్ట్ మార్టెం కోసం ఆసుపత్రికి తరలించారు.

# రోడ్డుపై బైఠాయించిన గుడిసె వాసులు

**హన్మకొండ** పదేండ్లుగా గత ప్రభుత్వం, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ గుడిసె వాసులకు డబల్ బెడ్ రూములు ఇస్తానని మభ్యపెట్టారని ఆరోపిస్తూ స్థానిక గుడిసె వాసులు ఆరోపించారు. అంబేద్కర్, జితేందర్ సింగ్ నగర్ లో పదేండ్ల క్రితం నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లలోకి పోవడానికి స్థానిక గుడిసె వాసులు ప్రయత్నించారు. వారిని సుబేదారి పోలీసులు అడ్డుకున్నారు. ప్రెస్ క్లబ్ సమీపంలో రోడ్డు పై బైటయించిన నిరసనకారులు కలెక్టర్ హామీ ఇస్తేనే విరమిస్తామని భీష్మించుకుని కూర్చున్నారు.

# శ్రీవారి సేవలో న్యాచురల్ స్టార్ నాని

**తిరుమల** తిరుమల శ్రీవారిని న్యాచుర ల్ స్టార్ నాని దర్శించుకున్నారు.. ఇవా ళ వేకువజామున సుప్రభాత సేవలో పాల్గొన్న అనంతరం స్వామి వారి నైవేద్య విరామ సమయంలో నాని స్వామి వారి సేవలో పాల్గొని మొక్కలు చెల్లించుకున్నారు.. దర్శనంతరం ఆలయ రంగనాయకులు మండపంలో వేద పండితులు వేద ఆశీర్వాదం అందించగా, ఆలయ అధికారులు పట్టు వస్త్రంతో సత్కరించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.. అనంతరం ఆలయ వెలుతులకు వచ్చిన న్యాచురల్ స్టార్ నానితో సెల్ఫీలు దిగేందుకు అభిమానులు ఉత్సాహం చూపించారు.. ముందుగా అలిపిరి నడక మార్గం ద్వారా తిరుమలకు చేరుకున్న నాని, నిన్న రాత్రి తిరుమలలో బస చేసారు.. న్యాచురల్ స్టార్ నాని నటించిన నూతన సినిమా "హ్రతి నాన్న" సినిమా విడుదల నేపథ్యంలో స్వామివారిని ఆశీర్వాదం అందుకుని, మొక్కులు చెల్లించుకున్నారు..

# సూపర్ మార్కెట్లో అగ్ని ప్రమాదం

**నరసరావుపేట** పల్నాడు జిల్లా నరసరావుపేటలోని చరిష్మా సూపర్ మార్కెట్ లో అర్ధరాత్రి భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. సమాచారం అందుకున్న పోలీసులు,అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకునే మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు. అగ్ని విస్తృతంగా అలముకోవడంతో నరసరావుపేట,చిలకలూరిపేట, సత్తెనపల్లి నుండి మూడు ఫైర్ ఇంజిన్ల సహాయంతో మంటలను ఆర్పే ప్రయత్నం చ్చేశారు. అగ్నిప్రమాదంలో సుమారు 3 కోట్ల మేర ఆస్తి నష్టం వాటిల్లిందని సూపర్ మార్కెట్ మేనేజింగ్ డైరెక్టర్ ఏలూరు నాగేశ్వరరావు వెల్లడించారు. చరిష్మా సూపర్ మార్కెట్ మొత్తం 5 బ్రాంచ్ లు ఉన్న క్రమంలో నరసరావుపేట మెయిన్ బ్రాంచ్ అని తెలిపారు. అగ్నిప్రమాదం సంభవించిందని తమకు సమాచారం అందిన వెంటనే సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకుని మంటలు నిలుపుదల చేసేందుకు పూర్తి స్థాయిలో తగిన చర్యలు తీసుకుని మంటలు అదుపులోకి తీసుకువచ్చామని అగ్నిమాపక అధికారి ఎంవి సుబ్బారావు తెలియచేసారు.

# ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణకి మంత్రి పదవి ఇవ్వాలి

**నాగర్ కర్నూల్** డాక్టర్ వంశీకృష్ణ గత 15 సంవత్సరాలుగా పార్టీని కాపాడుతూ, ఓడిపోయిన పార్టీకి అంకిత భావంతో ప్రజలకు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ పని చేశారని అదేవిధంగా జిల్లాలోని నాలుగు ఎమ్మెల్యే స్థానాలను గెలిపించుకున్నారని, గతంలో ఎమ్మెల్యేగా పనిచేసిన అనుభవం ఉందన్నారు. ఇప్పుడు జిల్లాలో అత్యధిక మెజారిటీ ,రాష్ట్రంలో అత్యధిక మెజారిటీలో రెండవ స్థానం లో నిలిచిన డాక్టర్ వంశీకృష్ణ గారికి మంత్రి పదవి ఇవ్వాలని అడ్వకేట్ కొయ్యల శ్రీనివాసులు అన్నారు. అచ్చంపేట ప్రాంతం నల్లమల ప్రాంతమని, చెంచులు ,ఆదివాసి ప్రజలు లంబడిలు, గిరిజనులు దళితులు అత్యధికంగా ఉన్నాయి ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలంటే డాక్టర్ వంశీకృష్ణ గారికి మంత్రి పదవి ఇచ్చి తీరాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి సిర్ర భరత్ కుమార్, అచ్చంపేట కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్ము బుచ్చి రాములు తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక మాసం మూడో సోమవారం

**- శ్రీకాళహస్తి ఆలయంలో భారీగా చేరుకున్న భక్తులు**

కార్తీక మాసం మూడో సోమవారం పురస్కరించుకొని శ్రీకాళహస్తి దేవస్థానం మరియు వివిధ ఆలయాల్లో భక్తులు ఉదయాన్నే కార్తిక దీపారాధన చేస్తూ ఓం నమఃశివాయ పంచాక్షరి మంత్రాన్ని పఠిస్తూ, భక్తిశ్రద్దలతో శివయ్యను దర్శించుకున్నారు, కొంతమంది భక్తులు కార్తిక దీపారాధన చేస్తున్న భక్తులకు అన్నప్రసాదం వితరణ చేశారు.మహిళా భక్తులు మాట్లాడుతూ..
కార్తీకమాసం శివకేశవులకు అత్యంత ప్రీతిపాత్రమైనదని ఈ నెల రోజులు పూజ చేసినా.. ముఖ్యంగా సోమవారం ఉపవాసం ఉండి.. అత్యంత భక్తిశ్రద్దలతో శివకేశవులను పూజిస్తే సత్ఫలితం దక్కుతుందని అయితే సోమవారం రోజు ఉపవాసం ఉంటే కోటి సోమవారాలు ఉపవాసం ఉన్న ఫలితం దక్కుతుందని 365 జ్యోతులతో కార్తిక దీపారాధన చేస్తే సంవత్సరం రోజులు దీపాలు పెట్టిన పుణ్యఫలితం దక్కుతుందని భక్తుల విశ్వాసం.ఈ కార్తీకమాసంలో
కార్తిక దీపారాధన చేస్తే సౌభాగ్యంతోపాటు ఇంటిలో లక్ష్మీదేవి కటాక్షస్తుందని, కైలాస ప్రాప్తిరస్తు

ప్రజాప్రశ్న



# సైక్లోన్ మిచౌంగ్ విధ్వంసం

మరింత తీవ్ర రూపం దాల్చిందని.. డిసెంబర్ 5న తీరం దాటే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. కృష్ణా జిల్లాలోని మచిలీపట్నం – నెల్లూరు మధ్య నేటి అర్ధరాత్రి తర్వాత తీరాన్ని తాకే అవకాశం ఉంది. తీరం దాటే సమయంలో ప్రచండ గాలులు వీస్తాయని, తుఫాన్ ప్రభావంతో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. అధికారులు అప్రమత్తమయ్యారు.అటు కేంద్రం ప్రభుత్వం కూడా అవసరమైన అన్ని చర్యలకు సహకారం అందిస్తామని తెలిపింది. తమిళనాడు, పుదుచ్చేరి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులతో కేంద్ర హెూం మంత్రి అమిత్ షా.. ఫోన్‌లో మాట్లాడారు. తాజా పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కేంద్రం నుంచి అందించే సహాయం గురించి వివరించారు. అదనపు ఎన్డీఆర్ఎఫ్ బృందాలను పంపిస్తున్నట్లు తెలిపారు. వరదల్లో చిక్కుకొని దిండిగుల్ జిల్లాలో (తమిళనాడు) ఓ వృద్ధుడు, ఓ మహిళ మృతి చెందారు. వారి వయసు వరుసగా 70 ఏళ్లు, 60 ఏళ్లు ఉంటుందని అధికారులు తెలిపారు. భారీ వర్షాల కారణంగా ఇంటి గోడ కూలిన ఘటనల్లో మరో ముగ్గురు మృతి చెందారు. చెన్నై సమీపంలోని పెరుంగళత్తూరు – నెడుంకుంద్రం రహదారిపై ఓ మొసలి కనిపించడం అలజడి సృష్టించింది. ఇందుకు సంబంధించిన వీడియో వైరల్ అవుతోంది. అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు అధికారులు సూచించారు. విద్యుత్‌కు అంతరాయం ఏర్పడటంతో చెన్నై సహా పలు ప్రాంతాల్లో అంధకారం నెలకొంది. ఇంటర్నెట్ సేవలకూ అంతరాయం ఏర్పడింది. మొబైల్ ఫోన్లు ఛార్జింగ్ లేకపోవడంతో వరద బాధితులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చెన్నైలో వాన బీభత్సానికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. చెన్నై ఎయిర్‌పోర్టులో భారీగా వరద నీరు చేరింది. విమానాల రాకపోకలను నిలిపివేశారు. స్కూళ్లు, కాలేజీలకు సెలవులు ప్రకటించారు. భారీ వర్షాల నేపథ్యంలో ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హెూమ్ కల్పించాలని ప్రైవేట్ కంపెనీలకు స్టాలిన్ ప్రభుత్వం సూచించింది.

### కలిసి ఎదుర్కొందాం.. రాజకీయ పార్టీలకు సీఎం స్టాలిన్ పిలుపు

మిచౌంగ్ తుఫాన్ తీవ్ర ప్రభావం చూపుతున్న వేళ తమిళనాడు సీఎం స్టాలిన్ అన్ని రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేశారు. తుఫాన్ విపత్తు నుంచి బయటపడేందుకు అన్ని రాజకీయ పార్టీలు, వాలంటీర్లు ప్రభుత్వంతో కలిసి పనిచేయాలని అభ్యర్థించారు. 'ఈ విపత్తును అందరం కలిసి ఎదుర్కొందాం. ప్రజలకు సాయం చేద్దాం' అని సీఎం స్టాలిన్ పిలుపునిచ్చారు.

# ముగిసిన ఎన్నికలు

ఈ క్రమంలో ఆయా రాష్ట్రాల్లో ఎన్నికల కోడ్ ను కేంద్ర ఎన్నికల సంఘం ఎత్తేసింది. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఇక వర్తించదని స్పష్టం చేసింది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు అక్టోబర్ 9న షెడ్యూల్ విడుదల చేయగా, నవంబర్ 3న ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేశారు. నవంబర్ 10 వరకూ నామినేషన్ల స్వీకరణ, 13న వాటి పరిశీలన, 15న ఉపసంహరణకు గడువు ఇచ్చారు. నవంబర్ 30న పోలింగ్ నిర్వహించారు. డిసెంబర్ 3న (ఆదివారం) ఓట్ల లెక్కింపు చేపట్టారు. ఫలితాలు విడుదల కావడంతో కోడ్ ఎత్తేస్తూ ఈసీ ఉత్తర్వులు జారీ చేసింది.

# ఓటమి నుంచి పాఠాలు నేర్చుకోండి,

**- మీ ఆక్రోశాన్ని చూపించకండి :** ఓటమి నుంచి గుణపాఠాలు నేర్చుకోవాలని, విద్వేషాలు ప్రచారం చేయడం ఆపేయాలని స్పష్టం చేశారు. ఎన్నికల ఫలితాల విషయానికొస్తే ప్రతిపక్షాలకు ఇదే మంచి అవకాశం. ఈ సమావేశాల్లో అందరూ సహకరించాలి. ఓడిపోయామన్న బాధని, ఆక్రోశాన్ని సమావేశాల్లో చూపించడం సరికాదు. ఓటమి నుంచి పాఠాలు నేర్చుకుని సానుకూలంగా ముందుకెళ్లాలి. గత 9 ఏళ్లుగా నెగటివిటీని ప్రచారం చేసింది చాలు. ఇప్పటికైనా మారితే ప్రజల్లో ఈ పార్టీలపై ఉన్న అభిప్రాయం కొంతైనా మారుతుందని అనుకుంటున్నాను. నాలుగు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు మాకెంతో ఉత్సాహాన్నిచ్చాయి అన్నారు ప్రధాని. దేశ ప్రజలు నెగటివిటీని తిప్పికొట్టారని స్పష్టం చేశారు ప్రధాని మోదీ. ఈ సమావేశాలు ప్రారంభం కాకముందే ప్రతిపక్ష నేతలతో భేటీ అయినట్టు వెల్లడించారు. అందరూ శీతాకాల సమావేశాలకు సహకరించాలని కోరినట్టు చెప్పారు. లోక్‌సభ ప్రజాస్వామ్యానికి దేవాలయం లాంటిదని ఇక్కడ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పని చేయాల్సిన అవసరముందని హితవు పలికారు.

# తుఫాన్ ప్రభావంపై కలెక్టర్లతో సీఎం జగన్ సమీక్ష

సీఎం ఆదేశాలు జారీ చేశారు.పంట కోతకు వచ్చే సమయంలో తుఫాను ముంచుకురావడంతో రైతాంగం తీవ్ర ఆందోళనకు గురవుతోంది. ఈ నేపథ్యంలో రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా అండగా నిలబడాలని అధికారులకు జగన్ సూచించారు. పొలాల్లో కోయని పంటను అలాగే ఉంచేలా చర్యలు తీసుకోవాలని, ఇప్పటికే కోసినట్లయితే ధాన్యాన్ని యుద్ధప్రాతిపదికన కొనుగోలు చేయాలని ఆదేశించారు. ఆదివారం ఒక్కరోజే 97 టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని, ఇప్పటి వరకు 6.5 లక్షల టన్నుల ధాన్యాన్ని భద్రపరిచామని ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. వర్షాల కారణంగా ఇళ్లు, గుడిసెలు దెబ్బతింటే రూ.10 వేలు ఆర్థిక సాయం అందించాలని సీఎం జగన్ ఆదేశించారు. తుఫాను తీవత్ర తగ్గిన తర్వాత పంట నష్టం అంచనాలు రూపొందించి పరిహారం చెల్లించాలని సూచించారు.మరోవైపు, తుఫాను ప్రభావంతో తిరుపతి, నెల్లూరు తీరప్రాంతాల్లో తీవ్రస్థాయిలో అలజడి నెలకుంది. ముంగినపూడి బీచ్‌లో సముద్రం 100 మీటర్ల మేర ముందుకొచ్చింది. పలు ప్రాంతంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి. నెల్లూరు, ప్రకాశం, గుంటూరు, కృష్ణా జిల్లాల్లోని సూళ్లూరుపేట, ఒంగోలు, కొవ్వూరు, చీరాల, మచిలీపట్నం, అవనిగడ్డ, రేపల్లె మండలాల్లోని తీర ప్రాంతాలకు సముద్రపు నీరు చొచ్చుకువచ్చే అవకాశం ఉంది. పలు పోర్టులో ప్రమాద హెచ్చరికలను జారీచేశారు. చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం, గుంటూరు, , కృష్ణా, పశ్చిమగోదావరి జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కొనసాగే అవకాశం ఉందని ఐఎండీ హెచ్చరించింది. ఉత్తర కోస్తాంధ్రలో మోస్తరు నుంచి విస్తారంగా వర్షాలు పడనున్నట్లు పేర్కొంది. మిచౌంగ్ ప్రభావంతో గడచిన 24 గంటల్లో తిరుపతి, నెల్లూరు జిల్లాల్లో అతి భారీ వర్షపాతం నమోదైంది. తిరుపతి పూలతోట వద్ద 30 సెం.మీ., అల్లంపాడు వద్ద 26 సెం.మీ., నెల్లూరులో 25.4 సెం.మీ వర్షపాతం, నాయుడుపేటలో 24 సెం.మీ, నెల్లూరు గాంధీనగర్‌లో 22 సెం.మీ., కట్టువపల్లేలో 21 సెం.మీ., వెంకటాచలంలో 19.7 సెం.మీ., చిట్టేడులో 19 సెం.మీ. వర్షపాతం నమోదైంది. తిరుమలలో గోగర్భం డ్యామ్ పూర్తిగా నిండిపోవడంతో గేట్లను ఎత్తి కిందికి నీటిని విడుదల చేయాలని అధికారులు నిర్ణయించారు.

# మళ్లీ మొదటికొచ్చిన ముచ్చట

ఆ అభిప్రాయాలపై ఓ నివేదికను తయారు చేసి అధిష్టానానికి పంపించారు. ఇక ఈరోజే సీఎం అభ్యర్థిపై ఓ క్లారిటీ వచ్చి ప్రమాణ స్వీకారం కూడా జరిగిపోతుందని అంతా అనుకున్నారు. కానీ కాంగ్రెస్ మార్క్ రాజకీయం మళ్లీ తెరమీదికొచ్చింది. అధిష్టానం పిలుపు మేరకు పరిశీలకులు ఢిల్లీకి వెళ్లగా అక్కడ అసలు పంచాయితీ మొదలైంది. రేవంత్ రెడ్డికి సీఎం పదవి ఇవ్వాలని పార్టీ శ్రేణుల్లో ఎక్కువ మంది డిమాండ్ చేస్తున్నారు. అధిష్టానం కూడా రేవంత్ వైపే మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. అయితే, ఈ నిర్ణయాన్ని సీనియర్ నేతలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్టు సమాచారం.అటు సీఎం పదవిపైనే కాదు ఇటు మంత్రి పదవులపై కూడా సీనియర్ నేతల పట్టు వీడటం లేదని తెలుస్తోంది. సీఎం రేసులో ఉన్న భట్టి విక్రమార్క విషయంలోనూ అభిప్రాయ భేదం వచ్చినట్టు తెలుస్తోంది. తనకు ఇస్తే సీఎం పదవి ఇవ్వాలని లేదా సింగిల్ డిప్యూటీ సీఎం ప్లస్ కీలక పదవి ఇవ్వాలని భట్టి కోరుతున్నారట. తనకు డిప్యూటీ సీఎం ఇస్తే మాత్రం తనకు మాత్రమే ఇవ్వాలని ఇంకొకరికి ఇస్తే ఒప్పుకొనే ప్రసక్తి లేదు అంటూ భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేసినట్టు సమాచారం. ఇక ఉత్తమ్ కూడా సీఎం సీటును ఆశిస్తున్నట్టు తెలుస్తోంది. ఒకవేళ సీఎం పదవి ఇవ్వకుంటే తన సతీమణికి మంత్రి పదవి ఇవ్వాలని ఉత్తమ్ డిమాండ్ చేస్తున్నట్టు సమాచారం. అధిష్టానం మాత్రం డిప్యూటీ సీఎం లేదా స్పీకర్ పదవి తీసుకోవాలని బతిమాలుతుందంట. ఇదిలా ఉంటే ఎస్సీ, బీసీల కోటాలో రెండు డిప్యూటీ సీఎం పదవులు ఇవ్వాలన్న ఆలోచనలో అధిష్టానం ఉందని తెలుస్తోంది. ఇక బీసీ కోటాలో పొన్నం ప్రభాకర్ డిప్యూటీ సీఎం పోస్టు అడుగుతున్నారట. ఇక శ్రీధర్ బాబుకు స్పీకర్ పదవి ఇస్తాననడంతో ఆయన కూడా అలిగినట్టు తెలుస్తోంది. ఖాళీగా అయినా ఉంటాను కానీ స్పీకర్ పదవి మాత్రం అవసరం లేదని ఆగ్రహం వ్యక్తం చేసినట్టు సమాచారం. మరోవైపు సీతక్కకు ఉప ముఖ్యమంత్రి పదవి ఇవ్వాలని రేవంత్ రెడ్డి కోరగా సమస్యే లేదని సీనియర్ నేతలు కరాఖండిగా చెప్పేశారంట. ఈ విషయంలో ఒకరిపై ఒకరు పరుష పదజాలంతో మాటలు అనుకున్నట్టు తెలుస్తోంది. దీంతో భట్టి, దామోదర రాజనర్సింహా, శ్రీధర్ బాబు సీఎల్పీ మీటింగ్ నుంచి కోపంతో వెళ్లిపోయినట్టు తెలుస్తోంది. ఇదిలా ఉంటే పీసీసీ చీఫ్ పదవిపైన కూడా సందిగ్ధత వీడలేదట.

# తీరుమారని 'హస్త' రాజకీయం

డీసీఎం పదవి ఇవ్వాలని, మాలో ఎవరికైనా సీఎం పదవి ఇవ్వాలని నలుగురు తెలంగాణలోని సీనియర్ నాయకులు కాంగ్రెస్ హైకమాండ్ కు మనవి చేశారని తెలిసింది. అయితే టీపీసీసీ అధ్యక్షుడి పదవితో పాటు సీఎం పదవి ఉంటుందనే రేవంత్ రెడ్డి అంగీకరిస్తారా ? అనే ప్రశ్న మొదలైయ్యింది. లేదంటే రెండున్నరేళ్లు ఒకరు, రెండున్నరేళ్లు ఒకరు ఫార్ములా కూడా తెరమీదకు వచ్చిందని, తెలంగాణకు చెందిన ఐదు మంది సీనియర్ నాయకులతో ఢిల్లీలో విడివిడిగా చర్చలు జరపాలని కాంగ్రెస్ హైకమాండ్ నిర్ణయించినట్లు తెలిసింది. తెలంగాణ నాయకులను ఏకతాటి మీదకు తీసుకువచ్చే భాధ్యను డీకే శివకుమార్ అప్పగించారని సమాచారం. ఇప్పటికే కర్ణాటకకు చెందిన ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, డీకే శివకుమార్ చర్చించారు.మల్లికార్జున్ ఖర్గే, డీకే శివకుమార్ తరువాత కేసీ వేణుగోపాల్ కూడా వీరితో చర్చించారని సమాచారం. కర్ణాటక ఫార్ములాలాగే, ఆ రాష్ట్రంలో మంత్రి పదవులు కేటాయించినట్లు తెలంగాణలో కూడా మంత్రి పదవులు ఆశించేవారికి లోక్ సభ ఎన్నికల్లో ఇన్ని సీట్లు గెలవాలి అనే టాస్క్ కూడా పెట్టాలని కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ టార్గెట్ పెట్టే అవకాశం ఉందని తెలిసింది. మంగళవారం కూడా తెలంగాణ సీఎం పేరు ప్రకటించే అవకాశం లేదని కర్ణాటకకు చెందిన ఆ పార్టీ సీనియర్ నాయకుడు ఒకరు అభిప్రాయం వ్యక్తం చేశారని తెలిసింది.

# ప్రతిపక్ష నేత ఎవరు.?

అధికార పీఠం దక్కించుకోగా, బీఆర్ఎస్ 39 సీట్లకు పరిమితమై ప్రతిపక్షహెూదా దక్కించుకుంది. అయితే అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా ఎవరికి బీఆర్ఎస్ పట్టం కట్టనుందన్నది ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ ఈ ఎన్నికల్లో గజ్వేల్, కామారెడ్డి స్థానాల్లో పోటీ చేసి గజ్వేల్ నుంచి గెలుపొందగా, కామారెడ్డిలో ఓడిపోయారు. గజ్వేల్ లో కేసీఆర్ 45,031 ఓట్ల మెజార్టీతో విజయ సాధించారు. ఇక ఆ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ సిరిసిల్ల నుంచి పోటీ చేసి 29,687 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు సిద్దిపేట నుంచి 82,808 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఈ క్రమంలో అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా ఎవరు ఉంటారన్న అంశం ఇప్పుడు చర్చాంశనీయంగా మారింది.

### ప్రతిపక్ష నేత బాధ్యతలు కేసీఆర్ స్వీకరిస్తారా

గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 2004లో టీఆర్ఎస్ పార్టీ 26 స్థానాలు గెల్చుకుంది. కేసీఆర్ మాత్రం ఆ ఎన్నికల్లో ఎంపీగా పోటీ చేశారు. దీంతో పార్టీ శాసనసభా పక్ష నేతగా జి.విజయరామారావు ఎన్నికయ్యారు. ఆ తర్వాత 2009లో జరిగిన ఎన్నికల్లో గులాబీ పార్టీ పది స్థానాలల్లో గెలిచింది. అప్పుడు పార్టీ ఎల్పీ లీడర్ గా ఈటల రాజేందర్ ఎన్నికయ్యారు. 2014లో జరిగిన ఎన్నికల్లో టీఆర్ఎస్ ఘన విజయంసాధించి అధికార పీఠం దక్కించుకుంది. శాసన సభా పక్ష నేతగా కేసీఆర్ ఎన్నికై, ముఖ్యమంత్రిగా పదేళ్ల పాటు పాలన సాగించారు. అయితే ఇప్పుడు జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎల్పీ లీడర్ గా, అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా ఉండేందుకు అంగీకరిస్తారా..?లేదా.. పార్టీలో మిగతా సీనియర్లకు ఆ బాధ్యతలు అప్పగిస్తారా అన్న విషయంలో సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఎన్నికల ఫలితాల అనంతరం డీలా పడ్డ బీఆర్ఎస్ నేతలంతా గప్ చుప్ గా ఉన్నారు. ఆ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్, హరీశ్ రావు, కవిత మాత్రం ప్రజా తీర్పుకు అనుగుణంగా పని చేస్తామని ప్రకటించారు. కేసీఆర్ ప్రగతి భవన్ ను ఖాళీ చేసి తన ఫాం హౌస్ కు వెళ్లిపోయారు. అయితే ఇవాళ గెలిచిన పార్టీ ఎమ్మెల్యేలతో, పోటీ చేసిన అభ్యర్థులతో కేటీర్ సమావేశమయి ఓటమిపై విశ్లేషణ, భవిష్యత్తు కార్యాచరణపై చర్చించారు. అయితే పార్టీ ఎల్పీ మీటింగ్ ఎప్పుడు జరుగుతుంది. ఎల్పీ లీడర్ ఎన్నికపై ఇప్పటి వరకు ఎలాంటి సమాచారం లేదు. అయితే రేవంత్ రెడ్డి సీఎంగా, అసెంబ్లీ శాసన సభాపక్షనేతగా ఉండగా, పదేళ్ల పాటు సీఎంగా పని చేసిన కేసీఆర్ ఎల్పీ లీడర్ గా ఉండే అవకాశం లేదని గులాబీ వర్గాలు చెబుతున్నాయి. గతంలో రేవంత్ రెడ్డిని అసెంబ్లీ నుండి సస్పెండ్ చేయడం, మాట్లాడనివ్వకుండా అడ్డుపడటం వంటి సంఘటనల దృష్ట్యా అసెంబ్లీలో పలుచన కాకుండా ఉండాలంటే కేసీఆర్ వంటి సీనియర్ రాజకీయ నేత ఆ బాధ్యతలు చేపట్టకపోవడమే మంచిదన్న అభిప్రాయం ఆ పార్టీలో వ్యక్తమవుతోంది. అసెంబ్లీలో రేవంత్ ప్రతీకార చర్యలు చేపడితే తమ పార్టీ అధినేత అవమానాలు ఎదుర్కోవాల్సి వస్తుంది కాబట్టి ఆ దిశగా పార్టీ అధినేత నిర్ణయాలు ఉండవని బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి.

### కేటీఆర్‌కు ఆ బాధ్యతలు అప్పగిస్తారా

పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఉన్న కేటీఆర్ కే శాసన సభా పక్ష నేత బాధ్యతలు అప్పగించవచ్చున్న ఉహాగానాలు గులాబీ పార్టీలో మొదలయ్యాయి. ఎన్నికల్లో పార్టీ నేతల అభ్యర్థుల కోసం 70 రోడ్ షోలు, 30 బహిరంగ సభల్లో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ క్రమంలో అసెంబ్లీలో ఎమ్మెల్యేలను నడిపిండే బాధ్యతను కేసీఆర్ కేటీఆర్ కే అప్పగిస్తారని గులాబీ పార్టీ నేతలు చెబుతున్నారు. రానున్న రోజుల్లో పార్టీ పటిష్టం చేయడంతో పాటు, పార్టీలో తన వారసుడిగా కేటీఆర్ స్థానం మరింత బలోపేతం చేసే వ్యూహంలో భాగంగా కేసీఆర్ నిర్ణయం ఉండవచ్చని, అందులో భాగంగా బీఆర్ఎస్ ఎల్పీ బాధ్యతలు కట్టబెట్టవచ్చని చెబుతున్నారు. అయితే కేటీఆర్ కు పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ గాను, శాసన సభలో ఫ్లోర్ లీడర్ వంటి రెండు కీలక బాధ్యతలు అప్పగిస్తే, ఒకే వ్యక్తికి రెండు పదవులు ఇవ్వడం విమర్శలకు తావిస్తుందేమోనన్న చర్చ జరుగుతోంది. అయితే ప్రాంతీయ పార్టీల్లో ఇదంతా సర్వసాధారణమేనని కేటీఆర్ కు ఎల్పీ బాధ్యతలు అప్పగించే అవకాశాలు కొట్టిపారేయలేమని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ప్రతిపక్ష నేతగా అసెంబ్లీలో వ్యవహరించే తీరుతో కేటీఆర్ మరింత గట్టి నాయకుడిగా ఎదుగుతాడని చెబుతున్నారు.

### ఎల్పీ లీడర్ అవకాశం హరీశ్ రావుకు దక్కేనా

అయితే పార్టీలో సీనియర్ గా, ట్రబుల్ షూటర్ గా, సీనియర్ మంత్రిగా, అసెంబ్లీలో పలు మార్లు అధికార పక్షంలో ఉన్నా, విపక్షంలో ఉన్నా ఆయా పార్టీలను ఇరుకనపెట్టగల నేతగా హరీష్ రావుకు పేరుంది.కేసీఆర్ తర్వాత పార్టీలో సీనియర్ లీడర్ గా ఆయనకు గౌరవం ఉంది. ఈ ఎన్నికల్లో హరీశ్ రావు 59 పైగా నియోజకవర్గాల్లో 80 వరకు ప్రచార సభల్లో పాల్గొని పార్టీ అభ్యర్థుల గెలుపుకు ప్రచారం నిర్వహించారు. వర్కింగ్ ప్రసిడెంట్ గా కేటీఆర్ ఉన్నందున, ఎల్పీ పదవి హరీశ్ రావుకు దక్కే అవకాశాలను కొట్టిపారేయలేమని గులాబీ పార్టీ నేతలు చెబుతున్నారు. అసెంబ్లీలో దీటుగా రేవంత్ రెడ్డిని ఎదుర్కోగల శక్తి హరీశ్ రావుకుందని, కేసీఆర్ ఛాయిస్ హరీశ్ రావు కావచ్చని చెబుతున్నారు. అయితే ఇప్పటికే ఈ ఎన్నికల్లో కేసీఆర్ కుటుంబంపై తీవ్ర విమర్శలు రావడంతో అటు వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ కు, శాసన సభలో ఎల్పీ లీడర్ గా హరీశ్ రావు కు అప్పగిస్తే పార్టీలో ఇతరులెవరికీ కీలక పదవులు ఇవ్వరా అన్న విమర్శలు తప్పవన్న చర్చ ఉంది. ఇదే అంశంపై అధికార కాంగ్రెస్ నుంచి విమర్శలు ఎదుర్కోవాల్సి వస్తుందేమోనని కారు పార్టీ నేతలు చెబుతున్నారు. రెండు కీలక పదవులు తన కుటుంబంలో వ్యక్తులకే కట్టబెట్టరన్న అపప్రదను బీఆర్ఎస్ ఎదుర్కోవాల్సి వస్తుందని చెబుతున్నారు. అయితే హరీశ్ రావు లాంటి దూకుడైన వ్యక్తే ప్రతిపక్ష నేతగా ఉంటే, రేవంత్ రెడ్డి స్పీడుకు అడ్డుపడుతుందన్న భావన వ్యక్తమవుతోంది.

### ఆ ముగ్గురికి కాకపోతే మరి ఎవరికి.?

పార్టీలో కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు కాకపోతే మరెవరికి ఈ ఛాన్స్ దక్కవచ్చని బీఆర్ఎస్ నేతలు లెక్కలు వేస్తున్నారు. గతంలోను దళిత వర్గానికి చెందిన విజయరామారావుకు, ఆ తర్వాత బీసీ నేత ఈటల రాజేందర్ కు ఎల్పీ లీడర్ గా అవకాశం ఇచ్చిన కేసీఆర్ డిప్యూటీ ఎల్పీలీడర్ గా హరీశ్ రావును ఎంపిక చేశారు. ఈ దఫా అలానే బీసీ లేదా దళిత, మహిళా ఎమ్మెల్యేలకు ఆ అవకాశం ఇస్తారా అన్నది వేచి చూడాలి. అయితే ప్రతిపక్ష నేతగా ఉండే వ్యక్తి కచ్చితంగా పార్టీని అసెంబ్లీలో నడపాల్సి ఉంటుంది కాబట్టి ఆ కీలకమైన పదవిని సమర్థతను బట్టే దక్కవచ్చని గులాబీ నేతలు చెబుతున్నారు.

# ఏపీ రాజధానిపై క్లారిటీ

ఏపీ రాజధానిగా అమరావతికి స్థానం కల్పించింది. రాజ్యసభలో ఎంపీ జావెద్ అలీఖాన్ అడిగిన ప్రశ్నకు కేంద్రం స్పష్టమైన సమాధానం ఇచ్చింది. దేశంలోని 39 శాతం రాష్ట్రాల రాజధానులకు మాస్టర్ ప్లాన్ లేదన్నది నిజమా? కాదా? అని ఈ సందర్భంగా ఎంపీ ప్రశ్నించారు.ఎంపీ జావెద్ అలీఖాన్ అడిగిన ప్రశ్నకు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి కౌశల్ కిషోర్ సమాధానం ఇస్తూ రాష్ట్రాల రాజధానులకు మాస్టర్ ప్లాన్ లేదన్న మాట అవాస్తమని పేర్కొన్నారు. ఏపీ రాజధాని అమరావతితో సహా 26 రాష్ట్రాల రాజధానులకు మాస్టర్ ప్లాన్ ఉందని ఉద్ఘాటించారు. త్రిపుర రాజధాని అగర్తల, నాగాలాండ్ రాజధాని కోహిమా మినహా మిగతా రాజధానుల మాస్టర్ ప్లాన్‌లను కేంద్రం ఆమోదించినట్లు తెలిపారు.

విశాఖ నుంచి త్వరలోనే పరిపాలన మొదలుపెట్టేందుకు సీఎం జగన్మోహన్ రెడ్డి సిద్ధమవుతున్న వేళ కేంద్రం నుంచి రాజధానిపై ప్రకటన రావడం గమనార్హం. ఇప్పటికే పలు ప్రభుత్వ విభాగాలు, అధికారులకు కార్యాలయాలను కేటాయిస్తూ ఉత్తర్వులు వెలువరించిన విషయం తెలిసిందే. డిసెంబరు నుంచి విశాఖ కేంద్రంగా పాలన ప్రారంభమవుతుందని సీఎం చేసిన ప్రకటనకు అనుగుణంగా రాజధాని తరలింపు ప్రక్రియ వేగవంతం చేసింది. విశాఖలో 35 ప్రభుత్వ శాఖల కార్యాలయాల ఏర్పాటుకు భవనాలు కేటాయిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నవంబరు 23న జీవో వెలువరించింది. మంత్రులు, ఉన్నతాధికారులు, కార్యదర్శులకు భవనాలు కేటాయిస్తూ మొత్తం 2.27 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణం అందుబాటులో ఉందని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ నేపథ్యంలో రాజధానిపై పార్లమెంట్‌లో కేంద్రం స్పష్టత నివ్వడం ప్రాధాన్యత సంతరించుకుంది.

# తెలంగాణ అసెంబ్లీ రద్దు చేసిన గవర్నర్

మరికొన్ని గంటల్లో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కానుంది. సీఎం ఎవరన్నది కాంగ్రెస్ కేంద్ర అధిష్టానం ప్రకటించనుంది.

దాంతో సీఎం ఎవరనేదానిపై ఉత్కంఠ కొనసాగుతోంది. అంతకుముందు తెలంగాణ ఎన్నికల ప్రధానాధికారి వికాస్ రాజ్ రాజ్ భవన్ కు వెళ్లారు. గవర్నర్ తమిళిసైకి రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నివేదికతో పాటు, గెలిచిన అభ్యర్థులు జాబితాను అందించారు. కొద్ది సేపటి కిందటే శాసనసభ రద్దు ప్రతులను గవర్నర్ కు అందించారు అసెంబ్లీ సెక్రటరీ నరసింహ చారి. అనంతరం శాసనసభను రద్దు చేశారు గవర్నర్ తమిళిసై. గవర్నర్ ఆమోదంతో ఎలక్షన్ కమిషన్ కొత్త అసెంబ్లీకి గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. తెలంగాణలో మూడో శాసనసభ ఏర్పాటు చేస్తూ గెజిట్ నోటిఫికేషన్ విడుదలైంది. ఈ గెజిట్ ను సీఈవో వికాస్ రాజ్, ఈసీ ముఖ్య కార్యదర్శి అవినాష్ కుమార్ గవర్నర్ తమిళిసైకి అందించారు.

దాంతో తెలంగాణలో రెండో అసెంబ్లీ రద్దు అయింది. ఈసీ అధికారులు గవర్నర్ ను కలవడంతో ఇక కాంగ్రెస్ నేతల బృందం సైతం తమిళిసైని కలవనుంది. కాంగ్రెస్ శాసన సభాపక్షనేతగా ఎన్నికైన వారి పేరును గవర్నర్ కు నివేదించనున్నారు. ప్రభుత్వ ఏర్పాటుకు తమను ఆహ్వానించాలని కాంగ్రెస్ నేతల టీమ్ గవర్నర్ ను కోరతారు. సీఎల్పీ నేతను సీఎంగా ప్రకటించి ప్రమాణ స్వీకారానికి తమిళిసై ఆహ్వానించనున్నారు.

# ఇంత అవినీతా..

## అసలు అధికారులు డ్యూటీ చేస్తున్నారా.?

- అధికారి కనుసైగల్లో అక్రమ షెడ్ నిర్మాణం
- ఒక్క నోటీసుతో సరి చర్యలు శూన్యం
- నాచారం రహదారిపైనే భారీ అక్రమ షెడ్ నిర్మాణం



నాచారం (ప్రశ్న న్యూస్) కాప్రా సర్కిల్ పరిధిలో అక్రమంగా యదేచ్చగా భారీ అక్రమ షెడ్ల నిర్మాణాలు జోరుగా కొనసాగుతున్నాయి. అయిన టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఏ నిర్మాణం చేపట్టిన అనుమతులు తప్పనిసరి. కానీ, అక్రమార్కులు నిబంధనలు తుంగలో తొక్కి అధికార పార్టీకి చెందిన అధికారుల అండదండలు ఉండడంతోనే అక్రమ షెడ్ల నిర్మాణ పనులు కానిచ్చేస్తున్నారు. దీంతో మున్సిపాలిటీ ఆదాయానికి భారీగా గండి పడుతుంది. నాచారం డివిజన్ లో మద్యం షాప్ కోసం వైజయంతికి ఎదురుగా ఓ భారీ షెడ్డు నిర్మాణం చేపడుతున్నారు. అక్రమ నిర్మాణాలు చేపడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని, కఠిన చర్యలు తీసుకుంటామని చాలా సందర్భాల్లో ఉన్నత అధికారులు చెబుతున్నారు. రహదారిపై ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మిస్తున్న ఈ అక్రమ షెడ్ పై స్థానికులు ఫిర్యాదులు చేస్తే న్యాక్ ఇంజనీర్, సెక్షన్ ఆఫీసర్, ఏసిపి కేవలం ఒక నోటీసు జారీ చేసి చేతులు దులుపుకున్నారు. పత్రికలో కథనాలు వచ్చిన అధికారులు చర్యలు తీసుకోకపోవడం వల్ల అవినీతికి నిదర్శమని స్థానికులు మండిపడుతున్నారు. కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు మామూళ్లకు అలవాటు పడి వాటిని పట్టించుకోవడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. ఫిర్యాదులు చేస్తే అధికారులు నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకోవడం తప్ప అక్రమ షెడ్లపై ఎలాంటి చర్యలు తీసుకున్న పాపాన పోవడం లేదు. భారీ అక్రమ షెడ్ల నిర్మాణాలపై అధికారులను వివరణ కోరగా అక్రమంగా నిర్మాణాలు జరుగుతున్నాయా ఆ విషయం ఇంకా మా దృష్టికి రాలేదంటూ తెలియని స్థితిలో అధికారులు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే పలు పత్రికల్లో ఈ షెడ్డు పై కథనాలు వచ్చిన డిప్యూటీ కమిషనర్ కానీ జోనల్ కమిషనర్ కానీ పట్టించుకోకపోవడంపై సర్వత్ర విమర్శలు వెలివెత్తుతున్నాయి. ఇప్పటికైనా జోనల్ కమిషనర్ పంకజ టౌన్ ప్లానింగ్ అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలు చేపడుతున్న నిర్మాణాదారులపై, అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుకుంటున్నారు.

## జాతీయ స్థాయి తైక్వాండో

# పోటీలలో సోహన్ రామన్

**కోరుట్ల :** ఉత్తరాఖండ్ రాజధాని డెహ్రాడూన్ లోని పరేడ్ గ్రౌండ్ ఇండోర్ స్టేడియంలో డిసెంబర్ 01 నుండి తేదీ 03 తేదీ వరకు నిర్వహించిన జాతీయ స్థాయి తైక్వాండో ఛాంపియన్షిప్ పోటీలలో కోరుట్ల పట్టణానికి చెందిన తైక్వాండో క్లబ్ స్టూడెంట్ శ్యామకూర సొహన్ రామన్ తెలంగాణా రాష్ట్ర తరపున పాల్గొని ఫైటింగ్ విభాగంలో అత్యంత ప్రతిభ కనబర్చి సెమీఫైనల్ లో కాంస్య పతకం సాధించాడు..ఈమేరకు ఈ పథకాన్ని తైక్వాండో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జనరల్ సెక్రెటరీ ప్రభాత్ శర్మ చేతుల మీదుగా అందుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ యాష్మిన్ భాషా, ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ లు సోహన్ రామన్ అభినందించారు..

# తిరుపతిలో ప్రతి వీధి లైట్ వెలగాల్సిందే



**తిరుపతి** తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రతి ఒక్క వీధి లైట్ వెలగాల్సిందేనని, అవసరమైన చోట్ల మరిన్ని వీధి లైట్లు ఏర్పాటు చేయాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఆదేశాలు జారీ చేసారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం డయల్ యువర్ కమిషనర్, అర్జీలు స్వీకరించే స్పందన కార్యక్రమంలో కమిషనర్ అర్జీలను స్వీకరించి సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పూలవానిగుంట మైత్రీ అపార్ట్మెంట్ వద్ద వీధి లైట్లు వెలగడం లేదని, చీకట్లో పాములు,పురుగులు ఇండ్ల వద్దకు వస్తున్నాయనే పిర్యాధుపై కమిషనర్ హరిత ఐఏఎస్ స్పందిస్తూ నగరంలోని ప్రతి ఒక్క వీధి లైట్ వెలగాల్సిందేనని, లైట్లు వెలగడం లేదని పిర్యాధులు రాకుండా నిత్యం లైట్లు వెలుగుతున్నాయా లేదా అని పర్యవేక్షణ వుండాలని, పాడైన లైట్లను వెంటనే మరమ్మత్తులు చేయించాలని, అవసరమైన చోట్ల వీధి లైట్లు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. అదేవిధంగా జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సచివాలయ అడ్మీన్లకు సూచనలు జారీ చేస్తూ తుఫాను హెచ్చరికలపై జాగ్రత్తగా వుండేలని, సమస్య ఎక్కడన్నా కనిపిస్తే వెనువెంటనే తమకి తెలియజేయాలన్నారు. సోమవారం వచ్చిన పిర్యాధుల్లో ముఖ్యంగా రాఘవేంద్రనగర్లో సైడు కాలువల కొరకు త్రవ్వినారని, సగమే కట్టడంతో మురుగునీరు ఇండ్ల ముందు నిలుస్తున్నదని, గాయత్రీనగర్లో వున్న తమకు రేషన్ కార్డ్ మంజూరు చేయించాలని, డి.ఆర్.మహల్ ఏరియాలోని గ్రీన్ పార్క్ అపార్ట్మెంట్ క్రింద కామన్ ఏరియాను ఆక్రమించారని, చింతలచేనులోని రోడ్డుకు అప్రోచ్ రోడ్డు వేయించాలనే పిర్యాధులు, అర్జీలపై కమిషనర్ హరిత ఐఏఎస్ స్పందిస్తూ సంబంధిత అధికారులు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్, మునిసిపల్ ఇంజనీర్ చంద్రశేఖర్, రెవెన్యూ అధికార్లు కె.ఎల్.వర్మ, సేతుమాధవ్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, డిప్యూటీ సిటీ ప్లానర్ శ్రీనివాసులు రెడ్డి, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్ర రెడ్డి, మేనేజర్ చిట్టిబాబు, సూపర్డెంట్లు, డిఈలు, ఆర్.ఐలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# హుందాగా తప్పుకున్నాం

నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. ఇక అదే సమావేశంలో బీఆర్ఎస్ శాసనసభ పక్ష నేతను కూడా ఎన్నుకుందామని ఎమ్మెల్యేలకు కేసీఆర్ సూచించారు. కేసీఆర్‌ను ఈ ఎన్నికల్లో గెలిచిన ఎమ్మెల్యేలతో పాటు పార్టీ ఎమ్మెల్సీలు, పలువురు సీనియర్లు కూడా కలిశారు. ప్రజలకు అందుబాటులో ఉండాలని, నియోజకవర్గ సమస్యలపై ఎప్పటికప్పుడూ నిలదీయాలని నేతలకు సూచించారు.

### కేసీఆర్ కు ఎమ్మెల్యే సర్టిఫికెట్ అందజేత

కామారెడ్డిలో కేసీఆర్ ఓటమి చెందగా, గజ్వేల్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు కేసీఆర్. నేడు బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ కు ధ్రువీకరణ పత్రాన్ని స్థానిక నేత వంటేరు ప్రతాపరెడ్డి అందజేశారు. ఆ సమయంలో ప్రతాపరెడ్డి వెంట మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఉన్నారు.

# కాలేజీ స్టూడెంట్స్‌కు బిర్యానీని వడ్డించిన నయనతార



కోలీవుడ్ హీరోయిన్ నయనతార తాజాగా నటించిన చిత్రం 'అన్నపూరణి'. నయన్ కెరీర్‌లో 75వ సినిమాగా వచ్చిన ఈ చిత్రాన్ని నీలేష్ కృష్ణ దర్శకత్వం వహించాడు. ఎస్. ఆర్.రవీంద్రన్ సమర్పణలో, నాస్ స్టూడియోస్ -ట్రైడెంట్ ఆర్ట్స్, జీ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మించాయి. ఇక ఈ సినిమా డిసెంబర్ 01న ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. పాజిటివ్ టాక్‌తో ఈ మూవీ ప్రస్తుతం థియేటర్‌లలో స్క్రీనింగ్ అవుతుంది. అయితే ఈ సినిమా సాధించిన విజయం పట్ల చిత్రబృందం చెన్నైలోని ఓ మహిళా కళాశాలను సందర్శించింది. ఇందులో నయనతారతో పాటు తమిళ నటుడు జై కూడా వచ్చి సందడి చేశాడు. నయనతార, జై లు లంచ్ టైమ్‌లో స్టూడెంట్స్‌తో ముచ్చటించి.. వారికి బిర్యానీ వడ్డించారు. ఇక నయనతార, జై లను చూడగానే ఆ స్టూడెంట్స్ ఆనందానికి అవధుల్లేకుండా పోయింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.

### కాంగ్రెస్ పాలనపై హీరోయిన్ మాధవీలత

# సంచలన కామెంట్

**ఇక తెలంగాణలో రావణ రాజ్యమే అంటూ పోస్టు**



తెలంగాణ అసెంబ్లీ ఎలక్షన్స్ లో కాంగ్రెస్ గెలుపొందడంపై హీరోయిన్ మాధవీలత సంచలన వ్యాఖ్యలు చేశారు. బీజేపీ పార్టీలో ఉన్నా ఆమె కాంగ్రెస్ పార్టీ గెలుపుపై ఇన్స్టాగ్రామ్ వేదికగా పోస్ట్ చేశారు. ఇక తెలంగాణలో నడిచేది రావణ రాజ్యమే అని కామెంట్ చేశారు. ఈ మేరకు ఆమె చేసిన పోస్ట్‌లో ఏముందంటే.. "ఐదేళ్ల తర్వాత తెలంగాణలో తినడానికి తిండి ఉండదు, ఉద్యోగాలు రావు, మహిళలకు భద్రత కరువవుతుంది.

హిందూ పండుగలు జరగవు, స్వేచ్ఛ అనేది కనిపించదు. తెలంగాణ కాంగ్రెస్ లవర్స్ అందరికీ నా శుభాకాంక్షలు. ఇకపై రావణ సామ్రాజ్యమే. ఎంజాయ్ చేయండి" అని ఇన్స్టా పోస్ట్‌లో పేర్కొంది. అంతే కాదు.. కాంగ్రెస్‌తో పోలిస్తే. బీఆర్ఎస్‌కు 99 మార్కులు ఇస్తాను' అని కామెంట్ చేసింది. ప్రస్తుతం ఆమె చేసిన పోస్ట్ నెట్టింట వైరల్ అవుతోంది. నెటిజన్లు మాత్రం మాధవీలతను కామెంట్లతో ఓ ఆట ఆడుకుంటున్నారు. "అది ప్రజలు ఇచ్చిన తీర్పు. దానిని అందరూ గౌరవించాలి. ఓసారి నువ్వు పార్టీ నుంచి బయటకొచ్చి చూడు. లోకం ఎలా ఉందో తెలుస్తుంది' అని ఓ నెటిజెన్ కామెంట్ చేశారు. మణిపూర్‌లో ఓ మహిళను నగ్నంగా రోడ్డు మీద నడిపించిన సమయంలో రూలింగ్‌లో ఉన్న నీ పార్టీ ఏం చేసింది? అని ప్రశ్నించాడు మరో నెటిజన్. విమెన్ సేఫ్టీ గురించి మీరు మాట్లాడొద్దు అంటూ హెచ్చరించాడు. "నచ్చావులే' చిత్రంతో హీరోయిన్ గా కెరీర్ ప్రారంభించింది మాధవీలతా.

ఆడపాదడపా అవకాశాలు అందుకున్నా.. చెప్పుకోదగ్గ విజయాలేవీ వరించలేదు. ఇక సినిమాలకు స్వస్తి చెప్పి బీజేపీ పార్టీలో చేరింది. 2019లో గుంటూరు వెస్ట్‌లో ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయింది.



# ప్రభాస్ ఫ్యాన్స్‌కు గుడ్‌న్యూస్

## - సలార్ నుంచి సెకండ్ ట్రైలర్

పాన్ ఇండియా మూవీ లవర్స్ ఎక్జయిటింగ్‌గా ఎదురుచూస్తున్న తెలుగు సినిమాల్లో సలార్ ఒకటి. కేజీఎఫ్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్, ప్రభాస్ కాంబినేషన్‌లో వస్తున్న ఈ చిత్రం రెండు పార్టులుగా రాబోతుంది. ఇప్పటికే విడుదల చేసిన సలార్ ట్రైలర్ యూట్యూబ్‌లో రికార్డులు బద్దలు కొడుతుంది. ఇప్పటివరకు ఈ సినిమా ట్రైలర్ అన్ని భాషల్లో కలిపి 150 మిలియన్ల (15కోట్లు)కు పైగా వ్యూస్ దాటాయి. ఈ ట్రైలర్‌కి ప్రశంసలతోపాటు విమర్శలు కూడా ఎదురవ్వడం చర్చనీయాశంగా మారింది. ఈ ట్రైలర్‌ని చూసిన కొందరు క్రిటిక్స్.. సినేరియా మొత్తం 'కేజీఎఫ్' తరహాలోనే ఉందని, కథ కూడా దాదాపు అలాగే ఉందని, దీన్ని 'కేజీఎఫ్ 3' అనుకోవచ్చని విమర్శలు గుప్పించారు. అయితే ఈ సినిమా ట్రైలర్‌పై విమర్శలు వస్తున్న నేపథ్యంలో మేకర్స్ సలార్ నుంచి రెండో ట్రైలర్ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తుంది. ఈ ట్రైలర్‌ను సినిమా విడుదలకు 5 రోజుల ముందు చిత్రబృందం విడుదల చేయనున్నట్లు సమాచారం. ఇక ఈ ట్రైలర్ ఫుల్ యాక్షన్ ప్యాక్‌డ్‌గా.. ప్రభాస్ రోల్‌ని హైలెట్ చేస్తుందని తెలుస్తుంది. కాగా.. దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఈ నెల 21న 'సలార్' ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న విషయం తెలిసిందే.

# ఆ సంఘటనకు చింతిస్తున్నా : నాని



'హాయ్ నాన్న' ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో విజయ్ దేవరకొండ, రష్మిక ఫొటోలను స్క్రీన్ పై ప్రదర్శించడం పెద్ద చర్చకే దారి తీసింది. జరిగిన పొరపాటుకు విజయ్ అభిమానులు, నెటిజన్లు ఈవెంట్ నిర్వాహకులతోపాటు చిత్రబృందాన్నీ తప్పుబట్టారు. తాజాగా ఈ ఇష్యూపై నాని స్పందించారు. ఈ నెల 8న హాయ్ నాన్న చిత్రం విడుదల నేపథ్యంలో వరుస ఇంటర్వ్యూల్లో పాల్గొన్న నాని ఫొటో విషయంపై మాట్లాడారు. "మా సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో నటుడు విజయ్ దేవరకొండ, రష్మికకు సంబంధించిన ఫొటోలను స్క్రీన్ పై వేయడం నిజంగానే దురదృష్టకరం. ఆ ఫోటో చూసి మేము కూడా షాకయ్యాం. ఇలాంటి ఈవెంట్స్ కోసం ఎంతోమంది పని చేస్తుంటారు. విజయ్ దేవరకొండ, రష్మిక మేమంతా స్నేహితులమే. సినిమా ప్రమోషన్స్‌లో ఇలాంటి సంఘటనలు జరుగుతుంటాయని వాళ్లకూ తెలుసు. అలా జరగడం వల్ల ఎవరైనా ఇబ్బంది పడి ఉంటే నాతోపాటు 'హాయ్ నాన్న' టీమ్ నుంచి క్షమాపణలు చెబుతున్నాం" అని అన్నారు. ఇక ఈ చిత్రం ప్రమోషనకు హీరోయిన మృణాల్ ఠాకూర్ దూరంగా ఉంటున్నారనడంలో వాస్తవం లేదు. ఆమె స్వల్ప అనారోగ్యానికి గురయ్యారు. అందులో భాగంగా విశ్రాంతి తీసుకుంటూ ప్రమోషన్సతో కనిపించడం లేదు. ఇకపై జరిగే ప్రతి ఈవెంట్‌లోనూ ఆమె ఉంటుంది. ప్రస్తుతం వరుస చిత్రాలతో బిజీగా ఉన్నా. నా సినిమాలపైనే ఎక్కువ ఫోకస్ పెట్టాలనుకుంటున్నా. డిఫరెంట్ క్యారెక్టర్స్‌తో సినిమా చేసి ప్రేక్షకుల్ని అలరించాలనుకుంటున్నా. సో.. వేరే హీరోల చిత్రాల్లో నటించే ఉద్దేశం ప్రస్తుతానికి లేదు. ఈ క్రమంలోనే పలు చిత్రాలు వదులుకున్నా.నాకు రీమేక్స్ నటించడం నాకు పెద్దగా నచ్చదు. ఇప్పటివరకూ రెండు రీమేక్ చిత్రాల్లో నటించా. ప్రస్తుతం ఉన్న రోజుల్లో భాషతో సంబంధం లేకుండా సినిమాలు చేయాలి. నేను ఓటీటీలోకి రావానుకుంటే 'గేమ్ ఆఫ్ థ్రోన్స్' వంటి ప్రాజెక్ట్‌తో రావాలనుకుంటున్నా.



# నా ఇంటికి వచ్చినట్లు ఉంది : జాన్వీకపూర్

శ్రీదేవి నట వారసురాలిగా చిత్ర పరిశ్రమలో అడుగుపెట్టింది.. జాన్వీ కపూర్. ధడక్' సినిమాతో బాలీవుడ్ తెరకు పరిచయమైన అతిలోక సుందరి కూతురు 'దేవర' సినిమాతో టాలీవుడ్‌కి పరిచయమవుతోంది. ఎన్టీఆర్ కథానాయకుడిగా నటిస్తున్న మాస్ యాక్షన్‌లో ఆమె కథానాయికగా నటిస్తోంది. కొరటాల శివ దర్శకుడు. సైఫ్ అలీఖాన్ ప్రతినాయకుడిగా నటిస్తున్నారు. జాన్వీ ఇందులో తంగమ్ అనే పాత్రలో కనిపించనుంది.

తాజాగా సెట్‌లో ఈ సినిమా అనుభవాల్ని పంచుకుంది. "దేవర' కోసం సెట్లోకి అడుగు పెట్టిన ప్రతిసారీ నేను నా ఇంటికి వస్తున్నట్లు అనిపిస్తుంది. సెట్లోని ప్రతి ఒక్కరూ నా సొంత మనుషుల అనిపిస్తారు. అంతే ప్రేమతో చూస్తారు. ఇది అమ్మతో నాకున్న తీవ్రమైన భావోద్వేగ అనుబంధం వల్ల జరుగుతుందనిపిస్తుంది. దేవర అవకాశంతో దక్షిణాదిన సినిమా చేయడం ద్వారా అమ్మతో అటాచ్ అయినట్లు అనిపిస్తోంది.

ఇదొక ఆధ్యాత్మిక అనుభూతి' అని జాన్వీ చెప్పుకొచ్చింది. తెలుగులో ఆమె నటిస్తున్న తొలి చిత్రమిది. దర్శకుడు రెండు భాగాలుగా తెరకెక్కిస్తున్నారు. తొలి భాగం 'దేవర పార్ట్-1గా వచ్చే ఏడాది ఏప్రిల్ 5న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రానికి అనిరుద్ధ్ సంగీతం అందిస్తుండగా, రత్నవేలు ఛాయగ్రాహకుడిగా పని చేస్తున్నారు.

### ఆయనతో నటించడం

# అద్భుతం : త్రిప్తి డిమ్రి



రణ్‌బీర్ కపూర్, రష్మిక మందన్నా జంటగా నటించిన యాక్షన్ థ్రిల్లర్ 'యానిమల్'. సందీప్ రెడ్డి వంగా దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో త్రిప్తి డిమ్రి.. జోయా అనే పాత్ర పోషించారు. ఆమె కనిపించింది కొద్ది సమయమే అయినప్పటికీ ఆమె నటనకు ప్రేక్షకులకు ఫిదా అయ్యారు. రణ్‌బీర్ - త్రిప్తి మధ్య సన్నివేశాలు నెట్టింట విపరీతంగా వైరల్ అవుతున్నాయి. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. త్రిప్తి మాట్లాడుతూ "రణ్‌బీర్ కపూర్‌తో వర్క్ చేయడం అద్భుతంగా ఉంది. ఆయన గొప్ప నటుడు మాత్రమే కాదు.. మంచి మనసు ఉన్న వ్యక్తి. యానిమల్'లో మా కెమిస్ట్రీకి ప్రేక్షకుల నుంచి చక్కని స్పందన వస్తోంది. భవిష్యత్తులో మేము మరోసారి కలిసి పనిచేసే అవకాశం వస్తుందని ఆశిస్తున్నా" అని త్రిప్తి డిమ్రి అన్నారు. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ చిత్రం నిడివి ఎక్కువ, వయలెన్స ఎక్కువ అనే కారణాలతో కాస్త నెగటివ్ టాక్ తెచ్చుకున్నప్పటికీ బాక్సాఫీస్ దగ్గర మాత్రం కలెక్షన్ల వర్షం కురిపించింది. మూడు రోజుల్లో సుమారుగా రూ.226 కోట్లు వసూలు చేసినట్లు ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి.

# అల్లం నారాయణ రాజీనామా చేయకపోవడం సిగ్గు చేటు - టీజేఎస్ఎస్



**అల్లం నారాయణ ద్రోహాలు , మోసాలు**

1. జర్నలిస్టులకు ఆర్థిక సహకారంలో నిర్లక్ష్యం
2. అర్హులైన పాత్రికేయులకు కాకుండా నకిలీ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డుల మంజూరు
3. మరణించిన జర్నలిస్టు కుటుంబాలపై నిర్లక్ష్యం
4. జర్నలిస్టులకు సరైన బీమా , హెల్త్ పాలసీ, వైద్య సౌకర్యాలు తీసుకురాలేదు
5. ఫేక్ జర్నలిస్టులపై చర్యలు శూన్యం
6. పాత్రికేయులకు ఇళ్ల స్థలాల హామీ ఫెయిల్
7. ప్రభుత్వం నుంచి అక్రమ కేసులకు రక్షణ లేదు
8. అధికార పార్టీతో కుమ్మక్కై జర్నలిస్టు సమాజాన్ని మోసం చేసిన అల్లం
9. ఒక్కసారి కాదు ఏకంగా 3 సార్లు చైర్మన్ గా పని చేసినా కనీస ఫలితం లేదు
10. అసలైన జర్నలిస్టులకు అన్ని రంగాల్లో అల్లం నారాయణ తీవ్ర అన్యాయం

**- పాత్రికేయులకు ద్రోహం చేసిన అల్లం నారాయణ**
**- జర్నలిస్టులను బజారున పడేసిన అకాడెమీ చైర్మన్**
**- గత ప్రభుత్వం ఆడించినట్లు ఆడిన మీడియా అకాడెమీ చైర్మన్ అల్లం**
**- తెలంగాణ జర్నలిస్టులకు పూర్తిగా ద్రోహం చేసిన ఘనుడు**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక సీట్లు గెలుచుకుని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకునేందుకు సిద్ధమైంది. మరో వైపు గత ప్రభుత్వం నియమించిన రాష్ట్ర మీడియా అకాడెమీ చైర్మన్ అల్లం నారాయణ ఇంకా రాజీనామా చేయకపోవడం సిగ్గు చేటు అని తెలంగాణ జర్నలిస్టు సంక్షేమ సంఘం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఒకవైపున గత ప్రభుత్వ అధినేత కేసీఆర్ రాజీనామా , దాదాపు 40 మంది వివిధ కార్పొరేషన్ ప్రతినిధులు , చైర్మన్లు రాజీనామాను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి పంపించారని సంఘం గుర్తు చేసింది.ఇలాంటి సమయంలో ఇంకా ఏం మొహం పెట్టుకుని పదవిలో కొనసాగుతున్నారని నిలదీసింది. ఇప్పటికే మూడు సార్లు తెలంగాణలోని జర్నలిస్టులకు ప్రాతినిధ్యం వహించిన అల్లం నారాయణ , ఇంకా ఎందుకు ఆలస్యం చేస్తున్నారో తమకు అర్థం కావడం లేదని సంఘం తప్పుబట్టింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వేలాది మంది పాత్రికేయ , రిపోర్టర్ సోదరులను నిట్ట నిలువునా ముంచిన అల్లం నారాయణ వెంటనే రాజీనామా చేయాలని సంఘం డిమాండ్ చేసింది.

# తెలంగాణలో నామినేటెడ్ల రాజీనామాలు

**- బోయిన్ పల్లి ఏఎంసీ రూటే సపరేట్**
**- మూకుమ్మడిగా రాజీనామా చేసిన కార్పొరేషన్ చైర్మెన్లు**
**- అవగాహన లేమితో అంతర్మథనం**

**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో వెలువడిన ఎన్నికల ఫలితాలు నేతల రాజకీయ జీవితాలను చిన్నాభిన్నం చేశాయి. బీఆర్ఎస్ 2018 నుండి 2023 వరకు అధికారంలో ఉన్నప్పుడు నాలుగు వివిధ శాఖలకు సంబంధించి చైర్మన్లు,నామినేటెడ్ పోస్టులను పార్టీ కోసం పనిచేసి, విధేయత చూపిన వారందరికీ ఆ పదవులను కట్టబెట్టారు, అదే కాక 2023లో జరిగిన సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా ఎన్నికల నోటిఫికేషన్ కు నెల రోజుల ముందు తాయిలాల రూపములో నామినేటెడ్ పదవులను కేటాయిస్తూ జీవోలను జారీ చేస్తూ పదుల సంఖ్యలో పదవులను కట్టబెట్టారు గత ప్రభుత్వం.2023 సార్వత్రిక ఎన్నికల్లో అధికార బీఆర్ఎస్ పార్టీకి ఎదురుగాలి వీచడంతో ప్రభుత్వం నిట్ట నిలువునా కూలిపోయింది,నామినేటెడ్ పోస్టులకు కూడా కాలం కాటేసింది.మొన్న ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా రావడంతో ముందుచూపుగానే సీఎం కేసీఆర్ తన రాజీనామాను గవర్నర్ తమిళ్ సై సౌందర్య రాజన్ కు అందజేసి తాజా మాజీ సిఎం గా మారి ఫామ్ హౌస్ బాట పట్టారు,ఇది ఇలా ఉంటే గులాబీ బాస్ కు తప్పని రాజీనామా తిప్పలు,ఆ పరిషాన్ మాకేందు కంటూ ముందస్తుగా తమ పదవులకు రాజీనామా చేస్తూ తీర్మానం చేసుకున్నారు.అలాగేనామినేటెడ్ పోస్టులను దక్కించుకున్న వారందరూ మూకుమ్మడిగా తమ రాజీనామా పత్రాలను రాష్ట్ర చీఫ్ సెక్రటరీ శాంత కుమారికి అందజేశారు.ఇదే బాటలో మరికొందరు కూడా ఉన్నట్లు సమాచారం.

**నామినేటెడ్ పోస్టులకు రాజీనామా చేసిన వారి వివరాలు:**

సోమ భరత్ కుమార్ చైర్మన్,రాష్ట్ర డెయిరీ డేవలప్మెంట్ కార్పొరేషన్. జూలూరి గౌరీ శంకర్ చైర్మన్,తెలంగాణ సాహిత్య అకాడమీ. పల్లె రవి కుమార్ గౌడ్ చైర్మన్, రాష్ట్ర కల్లుగీత కార్పొరేషన్. డాక్టర్ ఆంజనేయ గౌడ్ చైర్మన్, స్పోర్ట్స్ అథారిటీ,మేడె రాజీవ్ సాగర్ చైర్మన్,టీఎస్ ఫుడ్స్ కార్పొరేషన్. డా.దూదిమెట్ల బాలరాజు యాదవ్ చైర్మన్,గొర్రెలు,మేకల అభివృద్ధి సంస్థ. గూడూరు ప్రవీణ్ చైర్మన్, ట్రైక్సైల్స్ కార్పొరేషన్. గజ్జెల నగేష్ చైర్మన్,బేవరేజస్ కార్పొరేషన్. అనిల్ కూర్మాచలం చైర్మన్, ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్. రామచంద్ర నాయక్ చైర్మన్,ట్రైకార్. వలియా నాయక్ చైర్మన్,గిరిజన ఆర్థిక సహకార సంస్థ.వై.సతీష్ రెడ్డి చైర్మన్. డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్ చైర్మన్,రాష్ట్ర వైద్య మౌలిక సదుపాయాల కల్పన సంస్థ. రవీందర్ సింగ్ చైర్మన్,పౌర సరఫరాల సంస్థ. జగన్మోహన్ రావు చైర్మన్, రాష్ట్ర టెక్నాలజికల్ సర్వీసెస్.




**బోయినపల్లి మార్కెట్ కమిటీ,**
**- గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో..**

6/02/2023 నా డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ కూరగాయల మార్కెట్ యార్డు చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన రాగిరి హారిక, వైస్ చైర్మన్ వేణు గోపాల్ రెడ్డి.3/11/2023 సార్వత్రిక ఎన్నికల్లో ఘోర పరాజయం పాలైన బిఆర్ఎస్ పార్టీ.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నామినేటెడ్ పదవులు అనుభవిస్తున్న వారందరూ రాజీనామా చేస్తూ తెలంగాణ చీఫ్ సెక్రటరీ శాంత కుమారి కి రాజీనామా పత్రాలు అందజేస్తుంటే, బోయిన్ పల్లి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ కమిటీ మాత్రం ఇప్పటి వరకు కమిటీలో రాజీనామా పై ఎలాంటి చర్చ జరగకపోవడంఅవగాహన లోపమా ? మరేదైనా కారణమా కుర్చీ నీ పెట్టుకొని వెలాడాల్సిన అవసరం ఉందా ? ఈ కమిటీ వ్యవహార శైలి అర్థం గాక కమీషన్ ఏజెంట్లు తలలు పట్టుకుంటున్నారు.తన పదవిపై వ్యామోహంతో రాజీనామా చేసేందుకు వెనకాడుతున్నారా ?. తాజాగా ఇదే విషయం తెరమీదకు వచ్చి చర్చాంశంగా మారింది. ప్రభుత్వం పడిపోవడంతో నామినేటెడ్ పోస్టులకు వారందరూ సి.ఎస్ కు రాజీనామాలు పంపిస్తే, ఇక్కడి బోయిన్ పల్లి కమిటీ మాత్రం రాజీనామా ఊసే లేకుండా తమ పని తాము చేసుకుంటూ ఏఎంసీ పదవికి వన్నె తెచ్చేందుకు పూనుకున్నట్లు ఉంది వీరి వ్యవహారం.

# పదేళ్లలో ఎన్నో అద్భుతాలు చేసి చూపాం

**అయినా మరో పార్టీకి ప్రజలు పట్టం కట్టారు**
**ప్రతిపక్ష బాధ్యతను సమర్థంగా నిర్వహిద్దాం**
**లెజిస్లేచర్ పార్టీ సమావేశంలో కెటిఆర్**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** 10 సంవత్సరాల కాలంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో అనేక అద్భుతమైన కార్యక్రమాలు చేపట్టామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అందుకే ప్రజలు ఇంకో పార్టీకి అవకాశం ఇచ్చినా, మన పార్టీకి గౌరవప్రదమైన స్థానాలను కట్టబెట్టారన్నారు. ప్రజలు మనకు అందించిన ప్రతిపక్ష పార్టీ బాధ్యతను విజయవంతంగా నిర్వహిద్దామని సూచించారు. తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బీఆర్ఎస్ శాసనసభాపక్ష సమావేశం నిర్వహించారు. తెలంగాణ భవన్‌లో పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలతో సమావేశం అయ్యారు. ఈ సమావేశానికి మాజీ మంత్రులు, కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు, కీలక నేతలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కూడా హాజరయ్యారు. పార్టీ భవిష్యత్ కార్యాచరణపై సమావేశంలో చర్చించారు. ఓటమి పాలైన నియోజక వర్గాల్లోని పరిస్థితులపై సమీక్షించారు. ఈ సందర్భంగా వారితో కేటీఆర్ వారితో మాట్లాడారు. ఎన్నికల తర్వాత ప్రజల నుంచి మన పార్టీ నాయకత్వం పైన ఒక సానుకూల స్పందన వస్తున్నదని, మన పార్టీ అధికారం కోల్పోతుందని అనుకోలేదని చెప్పారు. సమాజంలోని అన్ని వర్గాల నుంచి వందలాది మెసేజ్లు వస్తున్న విషయాన్ని కేటీఆర్ తో పాటు, పార్టీ నాయకులు చర్చించారు. త్వరలోనే పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులతో విస్తృత స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని ముందుకు పోదాం అన్నారు. ప్రభుత్వంలో అధికారంలో ఉన్నప్పుడు సచివాలయం, ప్రగతి భవన్ కేంద్రంగా విధులు నిర్వహించిన మనమంతా, ఇకపైన పార్టీ కేంద్ర కార్యాలయం తెలంగాణ భవన్ కేంద్రంగా ప్రజలకు అందుబాటులో ఉందామన్నారు. ఈ సందర్భంగా పార్టీ తరఫున గెలిచిన ఎమ్మెల్యేలకు కేటీఆర్ అభినందనలు తెలిపారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిన సంగతి తెలిసిందే. వరుసగా మూడోసారి కూడా గెలిచి హ్యాట్రిక్ విజయం సాధిస్తామనుకున్న బీఆర్ఎస్ పార్టీకి పరాజయం తప్పలేదు. మొత్తం 119 స్థానాలకుగాను 39 స్థానాల్లో బీఆర్ఎస్ గెలిచింది. దీంతో అధికారం దూరం అయింది. కాంగ్రెస్ పార్టీకి 65 సీట్లు వచ్చాయి. దీంతో నేడు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తోంది.



# తెలంగాణలో భారీ వర్షాలు

**- హెచ్చరించిన వాతావరణ శాఖ**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):**రాష్ట్రంలో రాగల రెండు రోజుల్లో భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. సోమవారం నుంచి మంగళవారం ఉదయం వరకు భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, నాగర్ కర్నూల్, మహబూబాబాద్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఉరుములు, మెరుపులతోపాటు గంటకు 40 నుంచి 50 కిలో మీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని చెప్పింది. భూపాలపల్లి, జయశంకర్, ములుగు, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఈ మేరకు ఆయా జిల్లాలకు రెడ్ అలెర్ట్‌ను జారీ చేసింది. మంగళవారం ఉదయం నుంచి బుధవారం ఉదయం వరకు ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో అక్కడక్కడ అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు రెడ్ అలెర్ట్‌ను జారీ చేసింది. సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంటూ ఆరెంజ్ అలెర్ట్ ప్రకటించింది.కరీంనగర్, పెద్దపల్లి, నల్గొండ, జనగామ, యాదాద్రి భువనగిరి, జయశంకర్ భూపాలపల్లి, సిద్దిపేట, నాగర్ కర్నూల్ జిల్లాల్లో భారీ వర్షాలు కూరుస్తాయని చెప్పింది. వరంగల్, హన్మకొండ, కరీంనగర్, పెద్దపల్లి, నల్గొండ, జనగాం, యాదాద్రి భువనగిరి, జయశంకర్ భూపాలపల్లి, సిద్దిపేటతో పాటు పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో వర్షాలు కురుస్తాయని గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని వెల్లడించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది.

# కాంగ్రెస్ పార్టీ గెలుపుపై ధర్మపురి అర్వింద్ ఆసక్తికర వ్యాఖ్యలు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** సంవత్సరం క్రితం వరకు బీజేపీ తెలంగాణలో చాలా బలంగా ఉందని, కానీ ఈ ఏడాదిలో కాంగ్రెస్ బాగా పుంజుకొని.. ఏకంగా అధికారంలోకి వచ్చిందని ఎంపీ ధర్మపురి అర్వింద్ అన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్ శకం ముగిసిందని, బీఆర్ఎస్‌కు ఇవే చివరి ఎన్నికలని జోస్యం చెప్పారు. తెలంగాణ రాజకీయాల్లో చాలా మార్పులు వచ్చాయన్నారు. హుందాతనమైన భాష ఇప్పుడు వస్తుందని భావిస్తున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ పార్టీలో ఈ తరహా భాష ఉండదని.. దాడుల సంస్కృతి ఉండదని భావిస్తున్నామన్నారు. తెలంగాణలో నీచమైన రాజకీయాలకు స్వస్తి పలుకుతూ స్వచ్ఛమైన రాజకీయాలు చేద్దామని పిలుపునిచ్చారు. బీజేపీకి ఎనిమిది సీట్లే ఎందుకు



వచ్చాయన్న చర్చ చేయాల్సి ఉందన్నారు. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటే అని ప్రజలకు అర్థమైంది కాబట్టే ఈ ఫలితాలు వెలువడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. లిక్కర్ కేసులో కవితను జైలుకు పంపకపోవడం కూడా ఒక కారణమన్నారు. దీనికి సంబంధించి పార్టీలో చర్చ అవసరమన్నారు.ఏది ఏమైనా కేసీఆర్ ఓడిపోయినందుకు తమకు సగం సంతోషంగా ఉందన్నారు. రేవంత్ రెడ్డి గ్రేట్ లీడర్ అని కితాబునిచ్చారు. రేవంత్ రెడ్డి కూడా కిందిస్థాయి నుంచి వచ్చిన వ్యక్తి అని గుర్తు చేశారు. సీఎంగా ప్రమాణ స్వీకారం చేయబోయే రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు అన్నారు. రాష్ట్రంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలే ఉంటాయని జోస్యం చెప్పారు. కేంద్రంలో మళ్లీ బీజేపీయే అధికారంలోకి వస్తుందన్నారు. బలమైన అభ్యర్థి లేని చోటు నుంచి తాను పోటీ చేశానని, తన పార్లమెంట్ పరిధిలో రెండు స్థానాలు గెలిచామన్నారు. కోరుట్ల ప్రజలందరికీ ధన్యవాదాలు అన్నారు. తనను ప్రజలు ఎంపీగానే చూశారన్నారు. రూపాయి పంచకుండా తాను రాజకీయాలు చేశానన్నారు.

# మరోసారి లోకేశ్ పాదయాత్రకు బ్రేక్



**కాకినాడ (ప్రశ్న న్యూస్):** టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రకు మరోసారి బ్రేక్ పడింది. ఈ సారి వర్షాల కారణంగా యువగళం పాదయాత్ర నిలిచిపోయింది. "మిచాంగ్" తుఫాన్ రేపు(మంగళవారం) మధ్యాహ్నం నెల్లూరు - మచిలీపట్నం మధ్య తీవ్ర తుఫానుగా తీరం దాటనుంది. దీని ప్రభావంతో కోస్తాంధ్రలో చాలా చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ ప్రకటించింది. ఈ నేపథ్యంలో మూడు రోజుల పాటు యువగగళం పాదయాత్రకు లోకేష్ విరామం ఇచ్చారు. రోడ్డు మార్గాన యువనేత అమరావతికి బయలుదేరారు. తిరిగి 6వ తేదీ రాత్రికి పిఠాపురం నియోజకవర్గానికి లోకేష్ రానున్నారు. ఈ సందర్భంగా యువగళం పాదయాత్ర క్యాంప్ సైట్ నుంచి లోకేష్ మాట్లాడుతూ ముంచుకొస్తోన్న తుఫాన్ నేపథ్యంలో ప్రజలు అప్రమ త్తంగా ఉండాలన్నారు. తుఫాన్ బాధితులకు పార్టీ క్యాడర్.. నేతలకు ఆసరాగా నిలవాలని ఆదేశించారు. మిచాంగ్ తుఫాన్ తీవ్రత దృష్ట్యా యువగళం పాదయాత్రకి విరామం ప్రకటించినట్లు తెలిపారు. విపత్తుల సంస్థ జారీ చేసే హెచ్చరికలు ప్రజలు ఎప్పటికప్పుడు గమనిస్తూ జాగ్రత్తగా, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలు సురక్షిత ప్రదేశాలలో ఉండాలని... ఎట్టి పరిస్థితుల్లో బయటకు రావొద్దన్నారు. అత్యవసర పరిస్థితులలో ఉపయోగపడేలా మొబైల్ ఫోన్లు చార్జింగ్ ఉంచుకోవాలని చెప్పారు. శిథిల భవనాలలో అస్సలు ఉండొద్దని లోకేష్ పేర్కొన్నారు.

# మిజోరంలో దూసుకుపోతున్న జోరామ్ పీపుల్స్ మూవ్‌మెంట్ పార్టీ



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్):** మిజోరం అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీ అయిన జోరామ్ పీపుల్స్ మూవ్‌మెంట్ దూసుకుపోతోంది. 40 స్థానాలున్న మిజోరం అసెంబ్లీకి నవంబర్ 7న పోలింగ్ జరగ్గా.. 80 శాతానికి పైగానే పోలింగ్ నమోదైంది. మిగిలిన నాలుగు రాష్ట్రాలతో పాటు ఆదివారమే మిజోరం కౌంటింగ్ కూడా జరగాల్సి ఉంది. అయితే క్రైస్తవులు అధికంగా ఉన్న మిజోరంలో ఆదివారం సామూహిక ప్రార్థనలు జరుగుతాయి కాబట్టి.. కౌంటింగ్ తేదీ మార్చాలని రాజకీయ పార్టీలు, పౌర సంఘాలు కోరాయి. దాంతో మిజోరంలో కౌంటింగ్‌ను ఎలక్షన్ కమిషన్ సోమవారానికి వాయిదా వేసింది. ప్రస్తుతానికి అధికార మిజో నేషనల్ ఫ్రంట్ కేవలం 7 స్థానాల్లో ఆధిక్యంలో ఉండగా.. ప్రతిపక్ష జెడ్‌పీఎమ్ రెండు స్థానాల్లో గెలుపొంది, 27 స్థానాల్లో అధికారంలో ఉంది. బీజేపీ 3 సీట్లోలనూ, కాంగ్రెస్ 1 సీటులోనూ ఆధిక్యంలో కొనసాగుతున్నాయి. అధికారం దిశగా దూసుకుపోతున్న జెడ్‌పీఎమ్ అధినేత లాల్ దహోమాపై ప్రస్తుతం అందరి కళ్లూ ఉన్నాయి. జోరామ్ పీపుల్స్ మూవ్‌మెంట్ పార్టీని నడిపిస్తున్న 74 ఏళ్ల లాల్ దహోమా గతంలో ఎఖూ అధికారిగా పని చేశారు. గోవాలో కెరీర్ ప్రారంభించిన దహోమా మాజీ ప్రధాని ఇందిరా గాంధీ భద్రతా ఇన్‌ఛార్జ్‌గా విధులు నిర్వర్తించారు. ఆ తర్వాత ఉద్యోగాన్ని వదులుకుని కాంగ్రెస్ పార్టీ తరపున 1984లో లోక్‌సభలో అడుగుపెట్టారు. అనంతరం పార్టీని వీడి భారతదేశంలో ఫిరాయింపుల నిరోధక చట్టంపై డిశ్చార్జ్ అయిన మొదటి ఎంపీగా నిలిచారు. అనంతరం 2017లో జోరం నేషనలిస్ట్ పార్టీ స్థాపించి ఆ తర్వాత జోరామ్ పీపుల్స్ మూవ్‌మెంట్ కూటమిలో చేరారు. 2018లో ఆ కూటమి తరపున ముఖ్యమంత్రి అభ్యర్థిగా రంగంలోకి దిగారు. ప్రస్తుత ఎన్నికల్లో తన పార్టీని అధికారం దిశగా నడిపిస్తున్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588